





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :139 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 24 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :139 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 24 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## ఛత్తీస్‌గఢ్ ఎన్ కౌంటర్లో మరో మావోయిస్టు కీలక నేత మృతి



**పెన్ పవర్ డెస్క్:**ఛత్తీస్‌గఢ్ గరియాబాద్ ఎన్‌కౌంటర్‌లో మరో మావోయిస్టు కీలక నేత మృతి చెందారు. ఈ ఎన్ కౌంటర్లో చలపతి, దామోదర్, పాండు వంటి అగ్ర నాయకులు హతం కాగా.. మావోయిస్టు కీలక నేత చంద్రహాస్‌ను కూడా హతమార్చినట్లు పోలీసులు ప్రకటించారు. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్‌కు చెందిన ప్రమోద్ అలియాస్ చంద్రహాస్ చిన్నతనంలోనే ఇంటి నుండి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కమ్యూనిస్టు భావజాలంతో ఉన్న ప్రమోద్ మావోయిస్టుగా మారినట్లు పేర్కొన్నారు. ఈస్ట్ జోనల్ బ్యూరో ఇంచార్జ్‌గా చంద్రహాస్ పని చేస్తున్నట్లు తెలిపారు. మావోయిస్టు చంద్రహాస్‌పై రూ.20 లక్షల రివార్డు ప్రకటించారు. యాప్రాల్‌లో మావోయిస్టు

వివరాలు 2లో..

## కేంద్ర మంత్రి కావాలనే ఉద్దేశం లేదు..
# మరోసారి మోదీనే పీఎం

- వారసత్వం అనేది మిథ్య అన్న చంద్రబాబు
- అవకాశాలను అందిపుచ్చుకుంటేనే రాణించగలరని వ్యాఖ్య
- ఎవరైనా మోసం చేసి ఒకసారి మాత్రమే అధికారంలోకి రాగలరన్న బాబు
- జీవనోపాధి కోసం తాను రాజకీయాలపై ఆధారపడలేదన్న సీఎం
- అదానీ కాంట్రాక్టు వ్యవహారం యూఎస్ కోర్టులో పెండింగ్ లో ఉందన్న చంద్రబాబు



**పెన్ పవర్ డెస్క్:**రాజకీయం, సినిమాలు, వ్యాపారం, కుటుంబం ఏదైనా సరే వారసత్వం అనేది మిథ్య అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. నారా లోకేశ్ వారసత్వంపై దావోస్ లో ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చుట్టూ ఉన్న పరిస్థితుల వల్ల అవకాశాలు వస్తుంటాయని... వాటిని అందిపుచ్చుకుంటేనే రాణించగలరని చెప్పారు. జీవనోపాధి కోసం తాను రాజకీయాలపై ఆధారపడలేదని... అందుకే 33 ఏళ్ల క్రితమే కుటుంబ వ్యాపారాలను ప్రారంభించానని చంద్రబాబు చెప్పారు. బిజినెస్ అయితే లోకేశ్ కు తేలికైన పని అని... కానీ, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఆయన రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. లోకేశ్ రాజకీయాల్లోకి రావడంలో కుటుంబ వారసత్వం లేదని... ప్రజా సేవలో ఆయన తృప్తిగా ఉన్నారని చెప్పారు. వనరులను లూటీ చేసి డబ్బులు సంపాదించడం దేశాభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని చంద్రబాబు అన్నారు. జగన్ మళ్లీ సీఎం అయితే ఏమిటనే ప్రశ్నకు బదులుగా... ఎవరైనే సరే మోసం చేసి ఒకసారి మాత్రమే అధికారంలోకి రాగలరని, ప్రతిసారి రాలేరని చెప్పారు. రాజకీయాలైనా, వ్యక్తిగత జీవితమైనా విలువలు ఉండాలని చెప్పారు. గుజరాత్ లో బీజేపీ వరుసగా ఐదోసారి అధికారంలోకి వచ్చిందని... దీంతో అక్కడ అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున జరుగుతున్నాయని చంద్రబాబు అన్నారు. మోదీ మూడోసారి ప్రధాని అయ్యారని... నాలుగోసారి కూడా అవుతారని చెప్పారు. కేంద్ర మంత్రి కావాలనే ఉద్దేశం తనకు లేదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అదానీ కాంట్రాక్టులపై ప్రశ్నకు సమాధానంగా... ఆ వ్యవహారం అమెరికా కోర్టులో పెండింగ్ లో ఉందని... కచ్చితమైన సమాచారం వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే రాష్ట్రానికి గుడ్ న్యూస్




- దావోస్ పర్యటన నుంచి చంద్రబాబు తిరుగుప్రయాణం
- దావోస్ లోనే ఉండనున్న లోకేశ్
- కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ తో లోకేశ్ భేటీ
- ఏపీ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామన్న రవికుమార్

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణమైనప్పటికీ, మంత్రి నారా లోకేశ్ దావోస్ లోనే ఉన్నారు. ఇవాళ ఆయన కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈవో ఎస్. రవికుమార్ తో దావోస్ బెల్వడేర్ లో భేటీ అయ్యారు. రవికుమార్ తో భేటీ అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... కాగ్నిజెంట్ టెక్నాలజీస్ నుంచి రాష్ట్రానికి త్వరలోనే గుడ్ న్యూస్ రాబోతోందని చెప్పారు. "శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ ను ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, బయో టెక్నాలజీ, రెన్యూవబుల్ ఎనర్జీలో డీప్ టెక్ హబ్ గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో 2.2 మిలియన్ చదరపు అడుగుల కో-వర్కింగ్ స్పేస్

వివరాలు 2లో..

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నారా లోకేశ్ బర్త్ డే వేడుకలు



- మంత్రి నారా లోకేశ్ పుట్టినరోజు
- టీడీపీ ప్రధాన కార్యాలయంలో కేక్ కటింగ్
- కేక్ కట్ చేసి ఇతర నేతలకు తినిపించిన మంత్రి గొట్టిపాటి

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, విద్య, మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ (జనవరి 23)) పుట్టినరోజు జరుపుకుంటున్నారు.

వివరాలు 2లో..

## దావోస్ ఖర్చెంత?... పెట్టుబడులు ఎన్ని?



**పెన్ పవర్ డెస్క్:**ఏపీలోని కూటమి సర్కార్ కు దావోస్ పర్యటనపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. దావోస్ నుంచి ప్రభుత్వం ఎన్ని పెట్టుబడులు తెచ్చిందని, అక్కడికి వెళ్లి రావడానికి ఎంత ఖర్చు చేసిందని ఆయన ప్రశ్నించారు."దావోస్ వెళ్ళిరావడానికి ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది? దావోస్ నుంచి పెట్టుబడులు ఏమేరకు తెచ్చారు? తెలియపరిస్తే వినాలని ఉంది!" అంటూ అంబటి ట్వీట్ చేశారు. కాగా, సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రి నారా లోకేశ్ దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో సదస్సులో పాల్గొన్న విషయం తెలిసిందే. నాలుగు రోజుల పాటు అక్కడ వరుస సమావేశాలతో బిజీగా గడిపిన చంద్రబాబు ఇవాళ తిరుగు పయనం కాగా, మంత్రి లోకేశ్ ఇంకా అక్కడే ఉన్నారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమ విలీనానికి సెయిల్ సిద్ధమే... కానీ!



- ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం ప్యాకేజీ
- సెయిల్ లో విలీనమే దీర్ఘకాలిక పరిష్కారం అవుతుందన్న వాదనలు
- విలీనం చేసుకోబోమని సెయిల్ ఎక్కడా చెప్పలేదన్న శ్రీనివాసవర్మ
- అయితే అందుకు కొంత సమయం కోరుతోందని వివరణ
- ముందు, స్టీల్ ప్లాంట్ లాభాల బాట పట్టాల్సి ఉందంటోందని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**ఇటీవల విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11.440 కోట్లతో ప్యాకేజి ప్రకటించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వ పెద్దలు ఈ ప్యాకేజీని స్వాగతిస్తుండగా, విశాఖ స్టీల్ ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయడం, సొంతంగా ఉక్కు గనులు కేటాయించడమే దీర్ఘకాలిక పరిష్కారం అవుతుందని వివిధ

వివరాలు 2లో..

## చెక్ బౌన్స్ కేసులో రామ్ గోపాల్ వర్మకు మూడు నెలల జైలు శిక్ష

- చెక్ బౌన్స్ కేసుపై క్లారిటీ ఇచ్చిన రామ్ గోపాల్ వర్మ
- చెక్ బౌన్స్ కేసులో ఆర్‌జీవీకి 3 నెలల జైలు శిక్ష విధించిన ముంబయి అంధేరీ కోర్టు
- అలాగే వర్మపై నాన్‌బెయిలబుల్ వారెంట్ కూడా జారీ
- ఈ కేసుకు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందించిన దర్శకుడు
- ఇది తన మాజీ ఉద్యోగికి సంబంధించిన రూ. 2.38 లక్షల చెక్ బౌన్స్ కేసు అని వివరణ
- దీనిపై తన న్యాయవాదులు కోర్టుకు హాజరవుతున్నారని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**చెక్ బౌన్స్ కేసులో వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ముంబయి అంధేరీ మేజిస్ట్రేట్ కోర్టు 3 నెలల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. అలాగే ఆర్‌జీవీపై నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను కూడా జారీ చేసింది. అయితే, ఈ కేసుకు సంబంధించి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వర్మ స్పందించారు. "నా మీద అంధేరి కోర్టు విధించిన శిక్షకు సంబంధించి నేను క్లారిటీ ఇవ్వాలి అనుకుంటున్నాను. ఇది 7 ఏళ్ల క్రితం నాటి విషయం. ఇది నా మాజీ ఉద్యోగికి

వివరాలు 2లో..

## చంద్రబాబు మాటలు ఈ దశాబ్ధపు అతి పెద్ద జోక్

- అదానీపై చర్యలకు భయపడుతున్నారనేది నిజం: చంద్రబాబుపై షర్మిల ఫైర్
- అదానీపై చర్యలకు చంద్రబాబుకు కచ్చితమైన సమాచారం కావాలంట అని షర్మిల ఎద్దేవా
- అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్బీఐ స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందని వ్యాఖ్య
- తక్షణమే ఏసీబీని రంగంలోకి దించాలని డిమాండ్



వివరాలు 2లో..

## పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

- డయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించిన నిమ్మల రామానాయుడు
- నిర్వాసితుల ఖాతాల్లోకి వెయ్యి కోట్లు జమ చేశామని వెల్లడి
- మూడు కట్టర్ల ద్వారా డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్న మంత్రి

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానా యుడు పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. ఇటీవల ప్రారంభమైన డయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించారు. యంత్రాల పనితీరు గురించి




వివరాలు 2లో..

## కుంభమేళాలో 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు

- మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడి
- మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల భక్తుల పుణ్యస్నాలు
- కుంభమేళాకు 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా

**పెన్ పవర్ డెస్క్:**ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతోన్న కుంభమేళాలో ఇప్పటి వరకు 10 కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు దేశవిదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. ఈ మేరకు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పుణ్యస్నానాలపై ప్రభుత్వం ప్రకటనను విడుదల చేసింది. గురువారం రోజున మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు తెలిపింది. మకర సంక్రాంతి రోజు దాదాపు 3.5 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారని, 1.7 కోట్ల మంది పౌష్ పౌర్ణిమ వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపింది.

వివరాలు 2లో..



## రాహుల్ గాంధీకి అస్వస్థత

- ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్న రాహుల్
- వైద్యుల సూచన మేరకు ప్రచారాన్ని రద్దు చేసుకున్నారన్న ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్
- ఎన్నికల ర్యాలీలో పాల్గొంటారని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అస్వస్థతకు గురయ్యారు. అనారోగ్య కారణాలతో ఆయన నేడు ఢిల్లీ ఎన్నికల ప్రచారాన్ని కూడా రద్దు చేసుకున్నారు. ఢిల్లీలోని ముస్తఫాబాద్ లో రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే వైద్యుల సూచనల మేరకు రాహుల్ ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మాదిపూర్ లో ఎన్నికల ర్యాలీ జరుగుతుందని చెప్పారు. భారీ

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# నక్సల్స్ లేని దిశగా భారత్

అయిదు దశాబ్దాలకుపైగా ప్రభుత్వాలకు కంటిమీద కునుకు లేకుం డా చేసిన మావోయిస్టు ఉద్యమం దేశంలో ఇప్పుడు కనుమరు గు కానుందా? అంటే అవుననే అనిపిస్తోంది. ఒకప్పుడు దేశంలోని చాలా రాష్ట్రాలకు విస్తరించిన ఈ ఉద్యమం ఇప్పుడు కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. దండకారణ్య ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని కార్యకలాపాలు సాగి స్తున్న మావోయిస్టులను తుదముట్టించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం గత రెండు మూడేళ్లుగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. 2026 మార్చి చివరినాటికి మావోయిస్టురహిత దేశంగా మార్చడమే తమ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత ఏడాది ప్రకటించిన తర్వాత మావోయిస్టుల ఏరివేత జోరందుకుంది. ఛత్తీస్‌గఢ్-ఒడిషా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. దీనిపై తాజాగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్ లేని భారత్ దిశగా కీలక అడుగని వ్యాఖ్యానించారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నదన్నారు. ఇది నక్సలిజానికి గట్టి ఎదురుబెబ్బ. మన భద్రతా బలగాలకు ఇది గొప్ప విజయం. నక్సల్స్‌లేని భారత్ దిశగా ఇది ఓ కీలక అడుగు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నది. సీఆర్‌పీఎఫ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగమయ్యాయి అని అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్-ఒడిషా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడాలో జనవరి 19 రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ జరగుతున్నది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటివరకు 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు.తాజాగా రెండు రోజుల క్రితం చత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో కీలక నేతలు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు గుడ్డు ఉన్నట్లు తెలుస్తోంది.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై గతంలో అలిపిరి వద్ద జరిగిన దాడి కేసులో చలపతి ప్రధాన నిందితుడు. చిత్తూరు జిల్లాకు చెందిన ఇతనిపై కోటి రివార్డు ఉండడం గమనార్హం. రెండు రాష్ట్రాల సరిహద్దు జిల్లాలయిన గరియాబంద్, నౌపాడ జిల్లాల అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు తిరుగుతున్నారన్న నిఘావర్గాల సమాచా రం ఆధారంగా చత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా వెయ్యి మందికిపైగా కలిసి మూడు రోజుల పాటు చేపట్టిన ఆపరేషన్‌లో మావోయిస్టులకు చావుదెబ్బ తగిలింది. కొత్త ఏడాది ప్రారంభమయిన 20 రోజుల్లోనే ఇప్పటివరకు 40 మందికి పైగా మావోయిస్టు లు మృతి చెందారు. ఈ నెల 16న బీజాపూర్ జిల్లాలోని కాంకేర్‌లో జరిగి న ఎన్‌కౌంటర్‌లో18 మంది మావోయిస్టులు హతమయ్యారు. రెండు ఎన్‌కౌంటర్లలో పలువురు కీలక నేతలు హతమైనట్లు మావోయిస్టు వర్గాలే అంగీకరించాయి. ఇక గత ఏడాది జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో 219 మం ది నక్సల్స్‌ను భద్రతా దళాలు మట్టుబెట్టాయి.వీరంతా బస్తర్ ప్రాంతంలో హతమైనవారే. ఎన్‌కౌంటర్ల సందర్భంగా భద్రతా దళాలు ఏకే47, ఎస్‌ఎల్‌ఆర్ రైఫిళ్లులాంటి అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు డంప్‌ల ను స్వాధీనం చేసుకున్నాయి. అంతేకాకుండా 800 మందిని అరెస్టు చేయ గా, మరో 802 మంది ఆయుధాలను వదిలిపెట్టి పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. తాజా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా స్పందిస్తూ నక్సల్ ఉద్యమం అవసాన దశలో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం.అమిత్ షా వ్యాఖ్యలు నిజమేనని కొంతకాలంగా జరుగుతున్న ఘటనలను చూస్తే అర్థమవుతుంది. నక్సల్స్‌కు ఆయువుపట్టయిన చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వాలు ఏర్పడడంతో కేంద్రం బస్తర్ అటవీ ప్రాంతంలో చేపట్టిన 'ఆపరేషన్ ప్రహార్'కు స్థానిక బలం కూడా తోడయింది. అత్యాధునిక ఆయుధాలు,డ్రోన్లు లాంటి సాంకేతికతతో కేంద్రబలగాలు చేపట్టే గాలింపు చర్యలకు రాష్ట్ర పోలీసు బలగాలు దన్నుగా మారాయి.దీంతో బలగాలు గత కొన్ని నెలలుగా అడవంతా జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టులు ఎదురుపడితే చాలు విగతజీవులుగా మారిపోతున్నారు. వాస్తవానికి గత కొన్ని సంవత్సరాలగా నక్సల్స్ ఉద్యమంలోకి కొత్తగా రిక్రూట్‌మెంట్లు జరగడం లేదు. ఒకప్పుడు యువతను పెద్దగా ఆకర్షించిన ఈ ఉద్యమం ఇప్పుడు ఆ స్థాయిలో వారిని ఆకట్టుకోలేకపోతోంది. మరోవైపు అభివృద్ధి ఫలాలు తెచ్చిన మార్పు ఫలితంగా యువకులు ఎక్కువ మంది చదువులు, ఉద్యోగాలవైపు మొగ్గ చూపుతున్నారు.అంతేకాదు అయిదు దశాబ్దాల ఉద్యమంలో సాధించింది ఏమీ లేదని, వేలాది మంది బందూకులకు బలిగావడం ఒక్కటే మిగిలిందని వారికీ అర్థమవుతోంది. దళంలో ఉన్న కీలక నేతల్లో చాలామంది వయోభారానికి తోడు అనారోగ్యాల బారిన పడ్డంతో జనజీవన స్రవంతిలో కలవడానికి మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా అన్ని సాయుధ పోరాటాలలాగే ఈ ఉద్యమం కూడా రోజురోజుకు చిక్కి శల్యమవుతోంది. కనుమరుగు కావడం ఎంతో దూరంలో లేదనిపిస్తోంది.

# కృత్రిమ మేధస్సులో మానవ సామర్థ్య పరిరక్షణకు విద్యేకీలకం

## నేడు అంతర్జాతీయ విద్యా దినోత్సవం




విద్య అవసరం గుర్తించి ఐక్యరాజ్య సమితి ప్రతీ ఏట జనవరి 24న అంతర్జాతీయ విద్యా దినోత్సవం (ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ డే)ను చేయాలని నిర్ణయం తీసుకున్నది. ప్రపంచవ్యాప్తంగా పిల్లలకు విద్య నాణ్యత మారుతూ ఉంటుంది, మిలియన్ల మంది ఇప్పటికీ ఈ ప్రాథమిక మానవ హక్కును కోల్పోతున్నారు. మెరుగైన విద్యా సంస్కరణల కోసం ప్రచారం చేయడానికి, అందరికీ విద్య అందుబాటులో ఉండటానికి ప్రపంచ వ్యాప్తంగా విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారు.శాంతి మరియు అభివృద్ధిలో విద్య పాత్రను జరుపుకోవడానికి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ (యుఎన్‌జిఎ) జనవరి 24ని అంతర్జాతీయ విద్యా దినోత్సవంగా ప్రకటించింది. దీనిని డిసెంబర్ 3, 2018న 73/25 తీర్మానం ద్వారా యుఎన్‌జిఎ అధికారికంగా ప్రకటించింది. ఈ దినోత్సవ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, యునెస్కో ప్రతీసంవత్సరం ఒక థీమ్‌నుపేర్కొంది: 2018సంవత్సరం థీమ్: అందరికీ సమగ్రమైన, సమానమైన మరియు నాణ్యమైనవిద్య 2019 : శాంతి మరియు అభివృద్ధిని సాధించడంలో విద్య పాత్ర.

2020: ప్రజల శ్రేయస్సు మరియు శాంతి కోసం అభ్యాసం 2021 కోవిడ్-19 తరం కోసం విద్యను పునరుజ్జీవింపజేయడం 2022:విద్యలో సవాళ్లను పరిష్కరించడానికి పరివర్తనాత్మక మార్పు 2023: సామాజిక వృద్ధి మరియు వ్యక్తిగత సాధికారతకు పెట్టుబడి విద్య 2024: స్థిరమైన భవిష్యత్తుకు పునాదిగా శాంతి మరియు సామరస్యాన్ని పెంపొందించడంలో విద్య పాత్ర.

2025 సంవత్సరం " ఏఐ మరియు విద్య: ఆటోమేషన్ ప్రపంచంలో మానవ సామర్థ్యంని పరిరక్షించడం" అనే థీమ్‌తో ఏడవ అంతర్జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటుంది. కృత్రిమ మేధస్సు మరియు సాంకేతికత తీసుకువచ్చే వేగవంతమైన మార్పులను ప్రజలు అర్థం చేసుకోవడానికి, వాటికి అనుగుణంగా రూపొందించడానికి విద్య ఎలా సహాయపడుతుందనే దానిపై ఈ థీమ్ దృష్టి పెడుతుంది.

**అంతర్జాతీయ విద్యా దినోత్సవం 2025 లక్ష్యం:**

- ముఖ్యంగా బోధన, అభ్యాసం, మూల్యాంకనం మరియు విద్యా పరిపాలన కోసం ఏఐ అందించే కొత్త అవకాశాలను పరిశీలించండి.
- ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల కోసం యునెస్కో ఏఐ సామర్థ్య చట్రాలకు అనుగుణంగా, ఏఐసాంకేతికతలను అర్థం చేసుకోవడానికి, ఉపయోగించడానికి మరియు ప్రభావితం చేయడానికి అవసరమైన సామర్థ్యాలతో విద్యావేత్తలు మరియు అభ్యాసకులను సన్నద్ధం చేయడం ద్వారా కీలకమైన ఏఐ అక్షరాస్యత అభివృద్ధిని ప్రోత్సహించండి.
- వ్యక్తిగత సంబంధాలు మరియు భావోద్వేగ మేధస్సును పెంపొందించడం వంటి అభ్యాసానికి అవసరమైన మానవ అంశాలను భర్తీ చేయడానికి బదులుగా ఏఐ పూరిస్తుందని నిర్ధారించుకోండి.

సమాజంలో విద్యకున్న ప్రాముఖ్యత మరి ఏ ఇతర రంగానికి లేదనడంలో అతిశయోక్తి లేదు. విద్య అనేది వృద్ధి, పురోగతిని నిర్ధారించడానికి ఉపయోగించబడే కీలక సాధనం. ఐతే దురదృష్టవశాత్తు అందరికీ నేడు సమానమైన విద్యావకాశాలు కరువయ్యాయి. దీనికితోడు మహమ్మారి కోవిడ్-19 కారణంగా దేశాల్లో పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థల మూసివేత వలన పూరింపశక్యంగాని అంతరం ఏర్పడినది . ఆన్‌లైన్ విద్య కొంత వెసులుబాటు అందించినా పూర్తి స్థాయిలో విద్యార్జనకు దోహదపడటంలో వెనుకబడే ఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

**విద్యలో కృత్రిమ మేధస్సు(ఏఐ)మరియు ఆటోమేషన్:**

ఇటీవలి సర్వేల ప్రకారం, అధిక ఆదాయ దేశాలలో, సెకండరీ స్కూల్ విద్యార్థులలో మూడింట రెండు వంతుల మంది విద్యా పనులను పూర్తి చేయడానికి "ఆటోమేట్" చేయడానికి జనరేటివ్ ఏఐ సాధనాలను ఉపయోగిస్తున్నారు. సాంకేతికత ఎలా పనిచేస్తుందో, దాని ప్రస్తుత మరియు నిరంతరం అభివృద్ధి చెందుతున్న సామర్థ్యాలు, దాని బలాలు, దాని పరిమితులు మరియు దాని ప్రమాదాల గురించి నిర్ణయాలు తీసుకోవడానికి ఏఐ ని అర్థం చేసుకోవడం అవసరం. ఉపాధ్యాయులు మరియు పాఠశాలలు విద్యార్థుల పనిని అంచనా వేయడానికి మరియు ప్రతిస్పందించడానికి ఏఐ సాంకేతికతలను కూడా నిర్దేశిస్తున్నాయి. విద్యా రంగం లోపల మరియు వెలుపల యంత్రాలు తీసుకునే చర్యలకు జవాబుదారీతనాన్ని ఎలా కొనసాగించాలో స్పష్టం చేయడం కూడా విద్య మరియు పరిశోధనలు విప్పుటకు సహాయపడే తక్షణ పని.

**కృత్రిమ మేధస్సుసామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి విద్య:**

విద్యపై ప్రపంచ సుస్థిర అభివృద్ధి లక్ష్యం (ఎస్ డిజి4) దిశగా దేశాలు ఎలా పురోగతిని వేగవంతం చేస్తున్నాయో యునెస్కో కొత్త నివేదిక అంతర్దృష్టిని అందించింది. ఇది వారి విద్యా వ్యవస్థలను మార్చడానికి దేశాల చర్యల ఉదాహరణలను హైలైట్ చేస్తుంది. ఈవిధంగా యునెస్కో విద్యను ప్రపంచ ఎజెండాలో అగ్రస్థానంలో ఉంచింది.



ప్రొఫెసర్ డాక్టర్ శ్రీగౌరి కోసూరి
సవీత స్కూల్ ఆఫ్ లా,
సవీత విశ్వవిద్యాలయం, చెన్నై.

# చంద్రబాబు మాటలు ఈ దశాబ్ధపు అతి పెద్ద జోక్

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో గత ప్రభుత్వంసెకీతో చేసుకున్న ఒప్పందంపై ఆ మధ్య వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ అంశాన్ని ఉద్దేశించి సీఎం చంద్రబాబుపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల. అదానీపై చర్యలకు కచ్చితమైన సమాచారం కావాలని.. సమాచారం ఉంటే చర్యలు తీసుకుంటామంటున్న చంద్రబాబు మాటలు ఈ దశాబ్ధపు అతి పెద్ద జోక్ అని అన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ ఒప్పందాలపై కోర్టుకి వెళ్ళారని.. అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారని ప్రశ్నించారు షర్మిల.అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టీ కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని ఎందుకు చెప్పారని.. తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారు అని ఎందుకు ఆరోపణలు చేశారని అన్నారు షర్మిల.ప్రతిపక్షంలో ఉండగా అదానీ మీకు శత్రువు, అధికార పక్షంగా అదే అదానీ మిత్రుడు ఎలా అయ్యాడంటూ ప్రశ్నించారు షర్మిల. గత ప్రభుత్వం సెకీతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి జరిగిందని, అదానీ పవర్ తో చేసుకున్న అగ్రిమెంట్ వెనుక స్వయంగా మాజీ ముఖ్యమంత్రి రూ. 17వందల కోట్లు ముడుపులు తీసుకున్నారని, అమెరికన్ దర్యాప్తు సంస్థ ఎఫ్బీఐ స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందని అన్నారు.

%అమెరికన్ కోర్టుల్లో అదానీపై కేసులు కూడా పెట్టారని.. ఇంత తతంగం నడుస్తుంటే, అన్ని ఆధారాలు కళ్ళముందు కనిపిస్తుంటే, అదానీ మోసానికి రాష్ట్రమే అడ్డాగా మారితే.. మాజీ ముఖ్యమంత్రి నేరుగా అవినీతిలో భాగంగా ఉంటే, కచ్చిత సమాచారం కావాలని చంద్రబాబు అడగటం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నట్లే అని అన్నారు షర్మిల.అదానీతో మీకు కూడా రహస్య అజెండా లేకపోతే, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు మీకు ముఖ్యం అనుకుంటే, లక్ష కోట్ల రూపాయలు భారం పడే అదానీ విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని... అదానీ వ్యవహారంపై ఏసీబీని రంగంలోకి దించాలని... నిజానిజాలు ఏంటో నిగ్గు తేల్చాలని సీఎం చంద్రబాబును కాంగ్రెస్ డిమాండ్ చేస్తుందంటూ ట్వీట్ చేశారు షర్మిల.

# విశాఖ ఉక్కు పరిశ్రమ విలీనానికి సెయిల్ సిద్ధమే... కానీ!

- మొదటి పేజీ తరువాయి

వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ నేపథ్యంలో, కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికిప్పుడు విశాఖ ఉక్కు పరిశ్రమ విలీనానికి సెయిల్ అభ్యంతరం చెబుతోందని కేంద్ర ఉక్కు శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ కు ప్రస్తుతం ప్యాకేజీ ప్రకటించారని, కాబట్టి స్టీల్ ప్లాంట్ లాభాల బాట పట్టిన తర్వాతే విలీనం గురించి ఆలోచిస్తామని సెయిల్ స్పష్టం చేసిందని వివరించారు. అంతేతప్ప, స్టీల్ ప్లాంట్ ను ఎప్పటికీ విలీనం చేసుకునేది లేదని సెయిల్ ఎక్కడా చెప్పలేదని, దీనిపై జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. "సెయిల్ చెబుతున్నది ఇదే. విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉంది కాబట్టి మీరు ప్యాకేజీ ఇవ్వండి... మేనేజ్ మెంట్ మాకు అప్పగించండి అని సెయిల్ చెబుతోంది. మీరిచ్చిన ప్యాకేజీతో మేం మేనేజ్ మెంట్ చేసి ఆ ఉక్కు కర్మాగారాన్ని ఒక సక్రమ మార్గంలోకి తీసుకువచ్చేందుకు, నష్టాల నుంచి గట్టెక్కించేందుకు ప్రయత్నం చేస్తాం... నష్టాల నుంచి బయటికి తీసుకువచ్చాకే విశాఖ ఉక్కు పరిశ్రమను విలీనం చేసుకునే ప్రక్రియ గురించి ఆలోచిస్తాం... అంతే తప్ప ఉన్నపళంగా ఫ్యాక్టరీని విలీనం చేసుకోలేం... అందుకు కొంత సమయం పడుతుంది అని సెయిల్ చెబుతోంది" అని శ్రీనివాసవర్మ వివరించారు.

దీన్నిబట్టి, విశాఖ ఉక్కు పరిశ్రమను విలీనం చేసుకోవడంపై సెయిల్ సిద్ధంగానే ఉందని అర్థమవుతోందని, విలీనం చేసుకోవడంలేదనే మాట వాస్తవం కాదని స్పష్టం చేశారు.

# కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే రాష్ట్రానికి గుడ్ న్యూస్

- మొదటి పేజీ తరువాయి

అందుబాటులో ఉంది. కాగ్నిజెంట్ గ్రోత్ స్ట్రాటజీ, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్ -2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశాం. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటివాటిలో హై స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ను తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని కోరాం" అని లోకేశ్ వివరించారు.

కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ మాట్లాడుతూ... కాగ్నిజెంట్ టెక్నాలజీస్ లో పనిచేస్తున్న 80 వేల మంది ఉద్యోగులను టైర్ -1 నుంచి టైర్ -2 నగరాలకు మార్చేందుకు ప్రణాళికలను ప్రకటించామని తెలిపారు. గ్లోబల్ స్కిల్ ఇనిషియేటివ్ లో భాగంగా జనరేటివ్ ఏఐ అధునాతన సాంకేతిక నైపుణ్యాల్లో 10 లక్షల మందికి సాధికారిత కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించామని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని రవికుమార్ తెలిపారు.

# పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

- మొదటి పేజీ తరువాయి

అడిగి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న ప్రయోగశాలను సందర్శించి ప్యానల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరియల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... పోలవరం నిర్వాసితుల అకౌంట్లలోకి ఇటీవల వెయ్యి కోట్లు జమ చేశామని తెలిపారు. మూడు కట్టర్ల ద్వారా డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఫిబ్రవరి 1 నుంచి రెండో కట్టరు పని చేస్తుందని... మూడో కట్టరు ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వెయ్యి కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు.

# రాహుల్ గాంధీకి అస్వస్థత

- మొదటి పేజీ తరువాయి

బహిరంగసభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని... ఒంటరిగానే పోటీ చేస్తున్నామని చెప్పారు. రిపబ్లిక్ డే తర్వాత రాహుల్, ప్రియాంక సహా ఇతర నేతలు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తారని తెలిపారు.

# ఛత్తీస్‌గఢ్ ఎన్ కౌంటర్లో మరో మావోయిస్టు కీలక నేత మృతి

- మొదటి పేజీ తరువాయి

నేత చంద్రహాస్ తల్లిదండ్రులు నరసింహ,లక్ష్మిలు అక్క పార్వతి చెల్లి మీరా ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని తమకు అప్పగిస్తే అంత్యక్రియలు నిర్వహించుకుంటామని కుటుంబ సభ్యులు తెలిపారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నారా లోకేశ్ బర్త్ డే వేడుకలు

- మొదటి పేజీ తరువాయి

లోకేశ్ జన్మదిన వేడుకలను మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఏపీ మైనార్టీ కార్పొరేషన్ సలహాదారు ఎం.ఏ.షరీఫ్ ల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. మంత్రి గొట్టిపాటి రవికుమార్, వర్ల రామయ్య కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు. తమ ప్రియతమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దావోస్ పర్యటనలో నారా లోకేష్ రాష్ట్రం కోసం చేస్తున్న కృషి ఫలించాలని, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు రావాలని, తద్వారా రాష్ట్ర యువత భవిష్యత్తు బాగుండాలని నేతలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాతర్ల రమేష్, ఏవీ రమణ, కోడూరి అఖిల్ కుమార్, హసన్ బాషా, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెక్ బౌన్స్ కేసులో రామ్ గోపాల్ వర్మకు మూడు నెలల జైలు శిక్ష

- మొదటి పేజీ తరువాయి

సంబంధించిన రూ. 2.38 లక్షల చెక్ బౌన్స్ కేసు. దీనిపై నా న్యాయవాదులు కోర్టుకు హాజరవుతున్నారు. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉన్నందున దీని గురించి ఇంతకు మించి నేను ఏమీ చెప్పలేను" అంటూ ఆర్జీవీ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.కాగా, చెక్ బౌన్స్ కేసులో ఆర్జీవీకి మూడు నెలల జైలు శిక్ష విధించిన న్యాయస్థానం... మూడు నెలల్లోగా ఫిర్యాదుదారుడికి రూ. 3.72 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. అలా చేయని పక్షంలో మరో 3 నెలలు సాధారణ జైలు శిక్ష విధిస్తామని కోర్టు పేర్కొంది. 2018లో మహేష్ చంద్ర అనే వ్యక్తి వేసిన ఈ చెక్ బౌన్స్ కేసులో భాగంగా కోర్టు నేడు ఈ విధంగా తీర్పునిచ్చింది. గత ఏడేళ్లుగా కోర్టులో వాదనలు జరుగుతూనే ఉన్నాయని, వర్మ మాత్రం ఏనాడూ కోర్టులో హాజరు కాలేదని సమాచారం. దాంతో ఆగ్రహించిన ధర్మాసనం ఆయనకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి ఇలా తీర్పుని ఇచ్చింది.

# కుంభమేళాలో 10 కోట్లకు పైగా భక్తుల పుణ్యస్నానాలు

- మొదటి పేజీ తరువాయి

పండుగల వేళల్లో భక్తులు భారీగా తరలి వస్తుండటంతో పుణ్యస్నానాలు ఆచరించే ప్రదేశంలో భక్తుల సంఖ్యపై ప్రభుత్వం పరిమితులు విధించింది. మిగిలిన రోజుల్లో ఎలాంటి ఆంక్షలు అమల్లో ఉండవని వెల్లడించింది. కుంభమేళాకు ఈసారి 45 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటి వరకు 10 కోట్లకు పైగా భక్తులు వచ్చారు. జనవరి 13న ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు జరగనుంది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా




# పారిశ్రామిక రంగ అవకాశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి...

**జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, జనవరి 23 :** జిల్లాలో పారిశ్రామిక రంగ అవకాశాలు ఉన్న వాటిపై ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పర్యాటక, ఆతిథ్య రంగాన్ని పారిశ్రామిక రంగంగా గుర్తించాలని పారిశ్రామిక రంగ ప్రతినిధులకు తెలిపారు. పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక, ఆతిథ్య రంగాల్ని సేవా రంగాలుగా పరిగణన చేస్తున్న నేపథ్యంలో పర్యాటక రంగంతో పాటు ఆతిథ్య రంగాలైన హోటళ్లు తదితర వాటిని ఏర్పాటుచేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఇండస్ట్రీయల్ పార్క్ ను అభివృద్ధి చేయడం, ఐటీని ప్రోత్సహించడం, ఆన్ లైన్ పరీక్షల నిర్వహణ కేంద్రాలు ఏర్పాటుకు అవకాశాలు జిల్లాలో ఎక్కువగా ఉన్నట్లు కలెక్టర్ అభిప్రాయపడ్డారు. మినరల్స్ కు కూడా జిల్లాలో ఎక్కువ అవకాశాలు ఉన్నందున, దాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. నిమ్మ గడ్డితో వస్తువుల తయారీ కేంద్రాల స్థాపనకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన పారిశ్రామిక విధానం క్రింద తయారి, సేవా రంగాలకు పెట్టుబడి రాయితీ, స్టాంప్ డ్యూటీ, విద్యుత్ రాయితీ, భూమార్పిడి, జిఎస్టి, వడ్డీ రాయితీ తదితర అంశాల్లో ప్రభుత్వ రాయితీ కల్పిస్తున్న సంగతిని కలెక్టర్ గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, సహాయ సంచాలకులు పి.సీతారాము, రామకృష్ణ, ఐపిఓ కిరణ్, జిల్లా భూగర్భ జలాల అధికారి ఏ రాజశేఖర రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎన్.విజయ్ స్వరూప్, నాబార్డ్ ఏజీఎం దినేష్, జిల్లా రవాణా అధికారి ఎం.శశికుమార్, జిల్లా కార్మిక శాఖ అధికారి రామకృష్ణ, పారిశ్రామిక ప్రతినిధులు ఉదయభాను, శ్రీదేవి, ఇతర అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్ని అంటిన నారా లోకేష్ జన్మదిన వేడుకలు




# ఇవిఎం గొడౌన్లు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.





**పాడేరు,పెన్ పవర్ జనవరి 23.** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న ఇవిఎం గొడౌన్లను జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ గురువారం తనిఖీ చేసారు. అరకువ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గం (ఎస్టి), పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం (ఎస్టీ) రంపచోడవరం అసెంబ్లీ నియోజక వర్గం (ఎస్టీ),
అరకు వ్యాలీ పార్లమెంటు నియోజక వర్గం (ఎస్టీ) గొడౌన్లకు సీలు వేసిన తాళాల సీళ్ళును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలవారీ ఇవిఎం గొడౌన్ల తనిఖీలో భాగంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేసామని పార్టీల ప్రతినిధులు గొడౌన్ల వద్ద చేపట్టిన భద్రతా చర్యలు పై సంతృప్తి వ్యక్తం చేసారని అన్నారు.సీసీ కెమెరాలను పరిశీలించారు.భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మలత,పాడేరు డిప్యూటీ తాహాశీల్దార్లు లక్ష్మణ మూర్తి రెవెన్యూ ఇన స్పెక్టర్లు, వైఎస్ఆర్ సిపి,బిజెపి,టిడిపి పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడే పాడే అల్లరి పిల్లలం హోం లో బందీలమై ఉండాలా






- తెలిసి తెలియని చేసిన తప్పులకు క్షమాభిక్ష ఉండదా,,,,
- మమ్మును బంధించి మానసిక వేదనకు గురిచేసి మా ఆరోగ్యంతో ఆడుకుంటారా
- మాకు మంచి భవిష్యత్తు ఇవ్వండి మత్తులకు బానిసలు చెయ్యొద్దు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 23:** విశాఖపట్నం విశాఖ వ్యాలీ వద్ద ఉన్న జూవైనల్ హోం లో ఉన్న కొందరురర బాలికలు హోమ్ నుండి విడుదల చేయాల ఓని కోరుతూ చేపట్టిన నిరసన ఉద్యమం నిలుపుదల కాలేదు. గత నాలుగు రోజులుగా హోమ్ లో నాలుగు గోడల మధ్య ప్రారంభించిన నిరసన గురువారం నాటికి పతాక స్థాయికి చేరుకుంది. హోమ్ లో ఉన్న కొందరు బాలికలు గేటు బయటకు వచ్చి రహదారిపై తిష్ట వేసి తమను హోం నుండి విడుదల చేయాలని నినాదాలు చేశారు. నిరసన చేపట్టే వారిని హోమ్ నిర్వాహకులు మానసిక రోగులుగా చిత్రీకరించి మత్తుమందులిచ్చి ఆరోగ్యాలు పాడు చేస్తున్నారని పత్రికల ముందు బాలికలు ఆరోపించారు. బాలికలను హోమ్ లోపల కి తీసుకురావడానికి నిర్వాహకులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. ఆరిలోవ పోలీసులు సంఘటన స్థలంలో ఉన్నప్పటికీ పరిస్థితి అదుపులోనికి రాలేదు.తమను హోమ్ నుండి వదిలిపెడితే తప్ప కదిలేది లేదని బాలికలు పట్టుపట్టారు. పరిస్థితి విషమించడంతో
స్త్రీ శిశు స%శీ% క్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, డిప్యూటీ కలెక్టర్
జయ దేవి, ఎమ్మెల్సీ కళ్యాణి, నేషనల్ ఫెడరేషన్ ఇండియన్ వుమన్ రాష్ట్ర అధ్యక్షురాలు విమల, ఇతర సభ్యులు, ఏఐవైఎఫ్ నాయకులు హోంకి చేరుకొని
బాలికలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షురాలు ఎం ఆర్ ఎల్ రాధా, నలుగురు సభ్యులతో పాటు బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యుడు గోందు సీతారాం లను ఎమ్మెల్సీ కళ్యాణి, ప్రజాసంఘాల ప్రతినిధులు బాలికల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే న్యాయం చేయాలని కోరారు.

# కలెక్టర్ కు బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు.






**పాడేరు,పెన్ పవర్ జనవరి 23.** జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ కు 2024 సంవత్సరానికి బెస్ట్ ఎలెక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డ్ లభించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత ఏడాది ఓటర్ల జాబితా తయారీలో,సమ్మరీ రివిజన్ లో విశేస కృషి చేసి ఓటర్ల జాబితా తయారీకి పలు సూచనలు, నూతన ఓటర్లను చేర్పించడం, అనర్హులను తొలగించడం, ఓటరు జాబితాలో అభ్యంతరాలను పరిష్కరించడం తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఆ అవార్డుకు కలెక్టర్ ను ఎంపిక చేయడం జరిగింది.
ఈ నెల 25.వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగనున్న కార్యక్రమంలో కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఈ అవార్డును స్వీకరిస్తారు.కలెక్టర్ తో పాటు జిల్లాలో మరో నలుగురు అధికారులు,సిబ్బంది కూడా బెస్ట్ ఎలెక్టోరల ప్రాక్టీసెస్ అవార్డుకు ఎంపికైనట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ఉప కలెక్టర్ వి.ఎస్. లోకేశ్వర్ రావు,ఎఇఆర్ఓ గా విధులు నిర్వర్తించిన రంపచోడవరం తహసిల్దార్ పి. రామకృష్ణ,పాడేరు పిఎస్ నంబర్ 153 బిఎల్ఓ వి. సౌందర్య,అరకు పిఎస్ నంబర్ 294 బిఎల్ఓ కె.సుదర్ రావు లు ఎంపికయ్యారు.

# శంబర జాతరకు ఏర్పాట్లు వేగవంతం చేయాలి






**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 23 :** శంబర జాతరకు ఏర్పాట్లు పక్కాగా, వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జనవరి 27, 28, 29 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించే శంబర పొలమాంబ జాతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం శంబర జాతరను రాష్ట్ర కార్యక్రమంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. శంబర పోలమాంబ జాతర ఉత్తరాంధ్ర జిల్లాలలో ప్రసిద్ధి చెందిన పండుగ. జిల్లా కలెక్టర్ సమావేశంలో మాట్లాడుతూ జాతరను విజయవంతం చేసేందుకు ప్రతి అడుగు పకడ్బందీగా వేయాలని అధికారులను ఆదేశించారు. తాగు నీటి సరఫరాలో అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని ఆయన అన్నారు. తాగు నీటి సరఫరా కొరత లేకుండా చూడాలని, అవసరమగు పైప్ లైన్లు ముందుగా వేసి నిరంతర సరఫరా ఉండాలని ఆయన ఆదేశించారు. మరుగుదొడ్లు కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన స్పష్టం చేశారు. తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో సరైన పర్యవేక్షణ ఉండాలని ఆయన చెప్పారు. భక్తుల నడక మార్గంలోను, క్యూ లైన్ లకు వెళ్లే దారిలోనూ ఎటువంటి ఆటంకం ఉండరాదని ఆయన అన్నారు. చిల్లర దుకాణాలు ఏర్పాటుకు కొన్ని స్థలాలు గుర్తించి అచ్చట ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. నడక దారిలో ఎక్కడా అడ్డంగా దుకాణాలు ఉండరాదని ఆయన ఆదేశించారు. పారిశుధ్యం అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని అన్నారు. వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ప్రజలు పోలమాంబ దర్శనం చేసుకునేందుకు ప్రజా రవాణా శాఖ తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. క్యూలైన్లు, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు సక్రమంగా ఏర్పాటు చేయాలని, ఆలయానికి ఆనుకుని ఉన్న గోముఖి నది వద్ద స్నానాలు, వంటలు చేపట్టడంపై దృష్టి సారించాలని ఆయన తెలిపారు. పోలీసులు బందోబస్తు, కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని అన్నారు. రోడ్డు నిర్వహణ పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ప్లాస్టిక్ వాడకుండా చూడాలని ఆదేశించారు. జాతర చూసేందుకు ప్రజలు ఎక్కే ఏనుగు కొండ వద్ద ప్రాణాలను రక్షించే ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పాయింట్ వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రదర్శన శాలలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.

ఈ సమావేశంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్ భాస్కర రావు, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ, ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఏ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు





**గాజువాక :పెన్ పవర్, జనవరి 23:**ఐటీ మరియు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు 73వ వార్డులో గాజువాక తెలుగుయువత అధ్యక్షుడు బలగ.బాలునాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి లోకేష్ పుట్టిన రోజు పురస్కరించుకొని వార్డులో పేద మహిళలు వృద్దులకు చీరలు పంపిణీ జరిగింది ఈ సందర్బంగా బాలు నాయుడు మాట్లాడుతూ ఒక డైనమిక్ యువ నాయకుడి చేతులో తెలుగుదేశం పార్టీ భవిషత్తు బలంగా ఉందని , తన యువ గళం పాదయాత్ర తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చివేశారని కొనియాడారు .ఈ కార్యక్రమంలో 73 వార్డు అధ్యక్షుడు గోలగాని రమణ, సీనియర్ నాయకులూ మొల్లి ప్రకాష్ ,పంపన శ్రీను , ముత్యాలమ్మ , కురందాస్ కృష్ణ , అజయ్ కుమార్ , నాగిరెడ్డి నరసింహం, పీర్ బాబా , అప్పారావు , పెంటరావు ,గార గోపి , లక్ష్మి నారాయణ , బగ్గు రాజారావు కొలగాని శ్రీను , శివ , సోమి నాయుడు , తీగల నెహ్రు , మహిళా నాయకురాళ్లు వరలక్ష్మి , జ్యోతి , ప్రమీల , రాణి ,సత్యప్రియా, ఈశ్వరి అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు ..

## 2జి వినియోగదారుల బాధలు పట్టవా?

**బిఎస్ఎన్ఎల్ తీరుపై ఎంపీపీ బడుగు రమేష్ ఫైర్**




**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 23:**బిఎస్ఎన్ఎల్ అధికారులు హఠాత్తుగా ఏజెన్సీలో బిఎస్ఎన్ఎల్ 2జి సేవలు నిలిపివేయడంపై సర్వత్ర వినియోగదారులలో నిరసన వ్యక్తం అవుతుంది. ఈ మేరకు కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు బిఎస్ఎన్ఎల్ అధికారుల తీరుపై విచారం వ్యక్తం చేశారు. ఏజెన్సీలో నిరుపేదలంతా తమ అవసరాలపై కీప్యాడ్ ఫోన్లను వినియోగిస్తూ, బిఎస్ఎన్ఎల్ 2జి సిమ్ లనే కొనుగోలు చేసుకుని వాడుకుంటున్నారన్నారు. వారికి ప్రస్తుతం 4జి 5జి సేవలు వినియోగించుకునేంత పరిజ్ఞానం, ఆర్థిక స్తోమత లేదన్నారు. హఠాత్తుగా పూజి సేవలు నిలిపియడంతో వారంతా సమాచార రాకపోకలు నిలిచిపోయి అవస్థ పడుతున్నారు అన్నారు. తాను ఇటీవల బిఎస్ఎన్ఎల్ జిఎం కు ఫోన్ చేయగా, 4జి సేవలతో పాటు, ఏజెన్సీలో 2జీ సేవలు కూడా కొనసాగిస్తామని చెప్పి, పది రోజుల వ్యవధిలో 2జి సేవలు పూర్తిగా నిలిపివేయడం విస్మయం కలిగిస్తోందన్నారు. అలాగే ఏజెన్సీలో బిఎస్ఎన్ఎల్ సేవలు అరకొరగానే ఉన్నాయని, తరచూ సాంకేతిక లోపంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దీనిని అధికారులు సరిచేయాలని ఎంపీపీ కోరారు.

## ఘనంగా టిడిపి జాతీయ కార్యదర్శి లో కేశ్ జన్మదిన వేడుకలు







**గాజువాక: పెన్ పవర్ జనవరి 23:**టిడిపి కార్యాలయంలో సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి/ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ బాబు 43 జన్మదినోత్సవాన్ని పార్టీ కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు జిల్లా. మరియు నియోజకవర్గ పార్టీ నాయకులు మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కార్పొరేటర్లు బోండా జగన్. గంధం శ్రీనివాసరావు. పల్లా శ్రీనివాసరావు. రౌతు శ్రీనివాసరావు. బొడ్డు గోవింద పాత్రుడు, టిఎన్టియుసి రాష్ట్ర నాయకుడు.విల్లా రామ్మోహన్ కుమార్. బలగం బాలునాయుడు గాజువాక బిసి సెల్ అధ్యక్షుడు తమరి శివప్రసాద్. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంగాకృష్ణ. ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటరావు. వార్డ్ అధ్యక్షుడు రట్టి వాసు. కర్రీ దశంధ్ర. గోలగాని వెంకటరమణ. నమ్మి అప్పారావు. కోవిరి హరికృష్ణ. మరి ఇతర గాజువాక నియోజవర్గ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 23** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

జివియంసి 76 వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ యువగళంతో తెలుగు రాష్ట్రంలో చెరగని ముద్ర వేసుకున్న యువ నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, మంత్రిగా చేస్తున్న సేవలు మరువలేనివి అన్నారు. రాజకీయాలలో తండ్రికి తగ్గ తనయుడిగా అడుగడుగునా ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ, ప్రజలకు చేరువు గా ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. కోటి సభ్యత్వాలు దాటిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని దీనిలో ప్రధాన పాత్ర పోషించిన నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ కుటుంబం తరపున జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బాసెట్టి అప్పారావు, సుదర్శన్, కూన వెంకట్రావు, పీత రమణ, జిత్తుక రాజు, వియ్యపు వెంకన్న, ఉగ్రం, చంద్రమ్మ, మీరా బాయ్, రాజా, సరస్వతి, నాగమణి, నాయుడు, రమేష్, దుర్గారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు.








- టూరిజం డైరెక్టర్ కిల్లు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు.
- సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు
- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టె పాలు పండ్లు పంపిణీ.
- పాఠశాలలో కేక్ కటింగ్ చిన్నారులకు పుస్తకాలు పెన్సిళ్లు, పెన్నులు,పంపిణీ.

**పాడేరు,పెన్ పవర్ జనవరి 23.**అల్లూరి జిల్లా పాడేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,ఐటి శాఖ విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ 42.వ జన్మదిన వేడుకలు పాడేరులో ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు ముందుగా సాయిబాబా గుడి లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టె పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. కిల్లు రమేష్ నాయుడు స్వగ్రామమైన పాత పాడేరు ప్రభుత్వ పాఠశాలలో ఎంతోమంది ప్రముఖులు విద్యనభ్యాసించి కొంతమంది రాజకీయ ప్రతినిధులుగా,మరి ఎంతోమంది ఉన్నత స్థానంలో చేరుకున్న పాఠశాలను ఎన్నుకొని లోకేష్ బాబు 42.వ జన్మదిన వేడుకలు ఈ పాఠశాలలో చిన్నారులతో జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ పుట్టినరోజు వేడుకల్లో 10.కేజీల కేకు పై లోకేష్ బాబు ముఖ చిత్రం ప్రత్యక ఆకర్షణగా నిలిచిన కేకు చిన్నపిల్లలతో కటింగ్ కార్యక్రమం నిర్వహించి అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తెల్లటి మరియు గీతలు కలిగిన పొడవటి పుస్తకాలతో పాటు పెన్సిల్లు పెన్నులు బిస్కెట్లు పంచిపెట్టరు ఈ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, మాజీ చైర్పర్సన్ వంజంగి కాంతమ్మ,రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు,మాజీ సర్పంచులు బాకూరు బాలరాజు,మజ్జి భీమయ్య, ముడవ.వెంకటేశ్వర్లు, తౌడయ్య,సీనియర్ నాయకులు శోభ శ్రీనివాస్,గోల్లోరి అబ్బాస్, యూనిట్ ఇంచార్జ్ తామర మూర్తిబాబు,మూడవ శ్రీనివాస్,బల్లోజ్ గురువుల చిరంజీవి,పి మణి, బాకా శివలక్ష్మి, దూరు రమణ అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెరేడ్ గ్రౌండ్స్ పరిశీలించిన సబ్ కలెక్టర్





**పాడేరు,పెన్ పవర్ జనవరి 23.**ఈ నెల 26.న జరగనున్న భారత గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని స్థానిక సిఎహెచ్ పాటశాల మైదానంలో వేడుకలు నిర్వహించనున్న పెరేడ్

గ్రౌండ్ ను సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ బుధవారం పరిశీలించారు.గణతంత్ర వేడుకలకు అతిధుల ఆహ్వానం,వేదిక,పోలీసు కవాతు,విద్యార్థుల కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన,ఇతర విన్యాసాలు,అతిథుల సీటింగ్, తదితర ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు.

ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ త్రినధారావు నాయుడు,డిఇఇ ధ్రువకుమార్,డిఆర్ డిఎ పిడి వి.మురళి,డిపిఆర్ఓ గోవింద రాజులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నియంత్రణకు పోర్ట్ స్టేడియం వాకర్స్ మద్దతు



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జనవరి 23 :**జీ.వీ.ఎం.సీ పరిధిలో ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమానికి అక్క య్యపాలెం పోర్ట్ స్టేడియం వాకర్స్ అసోసియే షన్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అసో సియేషన్ అధ్యక్షులు ఎస్ ప్రసాదరావు మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ విడనాడి స్టీల్ గ్లా సులు, మట్టి గ్లాసులు మరియు సోడి పిండి తో తయారైన గ్లాసులు కూడా వాడవచ్చని అందరి కీ వివరించారు. ఈ సందర్భంగా సోడి పిండితో తయారైన పలు గ్లాసులను అందరికీ చూపించి వివరించారు. వీటి వల్ల ఎటువంటి పర్యావరణ హాని జరగదని అంతేకాకుండా ఈ సోడి పిండి గ్లాసును వాడిన తర్వాత మన కోన్ ఐస్ క్రీమ్ లాగే పూర్తిగా ఈ గ్లాసును తినేయవచ్చు అని అన్నారు. తద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్ని కూడా పరిరక్షించిన వారు అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మరియు వాకర్సు పాల్గొన్నారు

## ఆడాకుల, కించిలిలలో పశు వైద్య శిబిరాలు



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 23:**మండలంలోని ఆడాకుల, కించిలి గ్రామాలలో గురువారం పశు వైద్యాధికారి డా. కె రాజేష్ కుమార్ అధ్వర్యంలో "పశు ఆరోగ్య శిభిరాలు" ని ఏర్పాటు చేశారు. ఈ పశు ఆరోగ్య శిబిరంలో 50 అనారోగ్య పశువులకు వైద్యం అందించారు. గర్భ కోశ వ్యాధులకు నివారణ మందులు, చూలు తనిఖీలు నిర్వహించారు. అలాగే 200 పెద్ద పశువులు, 64 పెయ్యలు , 210 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. అనంతర%శీ% మండల పశు వైద్యాధికారి డా.' కె.రాజేష్ కుమార్ గ్రామ రైతులతో నిర్వహించిన సదస్సులో మాట్లాడుతూ– ప్రస్తుతం పశు సంవర్ధక శాఖ అమలు చేస్తున్న పథకాలు గురించి తెలియజేసారు . ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డి శ్రీనివాస్, ఏ హెచ్ ఏ లు వెంకటరమణ, శివ కుమార్ , ఈశ్వర్ రావు, శ్రీను,గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# సురేష్ కుమార్ యువతకు ఆదర్శం.

- ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు.





**పాడేరు,పెన్ పవర్ జనవరి 23.** అల్లూరి జిల్లా పాడేరు.
కష్టాలను అధిగమించి ఉన్నత విద్యావంతునిగా ఎదిగిన డాక్టర్ తెడబారికి సురేష్ కుమార్ ఎంతోమంది యువతకు మార్గదర్శకంగా నిలుస్తారని రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు.సురేష్ కుమార్ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఎం ఫిల్ కోసం సమర్పించిన గిరిజనాభివృద్ధి లో ఐటిడిఎ ల పాత్ర' పరిశోధనా పత్రాన్ని కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు కు విజయనగరం లోని కమీషనర్ క్యాంపు కార్యాలయంలో గురువారం అందజేశారు.ఈ సందర్భంగా సురేష్ కుమార్ ను డాక్టర్ డివిజి శంకరరావు ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సురేష్ కుమార్ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని విద్య పట్ల మక్కువతో ఉన్నత విద్యా వంతులుగా ఎదిగి డాక్టరేట్ సాధించడం
సంతోషంగా వుందన్నారు.ఆయన కృషి పట్టుదల నేటి యువతరానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.

# సెల్ టవర్ల స్థలాల జాయింట్ సర్వే వేగంగా పూర్తి చేయండి.

జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్.





**పాడేరు,పెన్ పవర్ జనవరి 23.** అల్లూరి జిల్లా పాడేరు అధికారులు సమన్వంతో సెల్ టవర్ల సర్వే వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు.రెవెన్యూ అధికారులు,అటవీ శాఖ,నెట్ వర్క్ ఆపరేటర్లు సంయుక్తంగా జాయింట్ సర్వే పూర్తి చేసి సెల్ టవర్ల నిర్మాణాలు చేపట్టాల పేర్కొన్నారు.గురువారం ఆయన కార్యాలయం నుండి ఐటిడిఏ పి.ఓ, సబ్ కలెక్టర్,అటవీ శాఖ,రెవెన్యూ అధికారులు,బిఎస్ఎన్ ఎల్,జియో,ఎయిర్ టెల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ టవర్ల నిర్మాణానికి ఎదరవుతున్న స్థలాల పరిశీలించిన సమగ్రమైన సర్వే చేసి ప్రతిపాదిస్తే జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి అనుమతులు జారీ చేస్తామన్నారు.సర్వే రిపోర్టులు వెంటనే సమర్పించాలని చెప్పారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఐటిడిఏ పి.ఓ వి. అభిషేక్ సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ డి ఎఫ్ ఓ సందీప్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఇ.ఇలు కె.వేణుగోపాల్, పంచాయతీ రాజ్ ఇ.ఇ టి. కొండయ్య పడాల్, జియో,ఎయిర్ టెల్,
బిఎస్ఎన్ఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ జన్మదినం సందర్బంగా రక్తదానం.





- భవిష్యత్తులో ఎన్నెన్నో పదవులు చేపట్టాలి.
- రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్.

**పాడేరు,పెన్ పవర్ జనవరి 23.** అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు కిడారి క్యాంపు కార్యాలయంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నవతరం రాజకీయాలకు నాంది పలికిన యువతరం నాయకుడు మన లోకేషన్న అని.నిస్వార్ధ ప్రజా సేవకులు అను నిత్యం ప్రజాసేవకై పరితపించే గొప్ప నాయకుడని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, అందిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు,క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్,మురళి సాగర్,కర్రా అచ్చిబాబు,మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరాజు,ధర్మ తదితరులు పాల్గొన్నారు

# :ప్రతి నిరుపేద విద్యార్థికి మెరుగైన విద్య ను అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..







- విద్యార్థులు అవకాశాలను అంది పుచ్చు కోవాలి...
- టిడిపి జాతీయ కార్య దర్శి,రాష్ట్ర విద్యా, ఐటి మంత్రి నారా లోకేష్ జన్మ దిన వేడుకల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరి చర్ల విరేష్ దేవ్..

**కురుపాం, పెన్ పవర్, జనవరి- 23,** ప్రతీ నిరుపేద విద్యార్థికి మెరుగైన విద్య ను అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ,విద్యార్థులు అవకాశాలను అంది పుచ్చు కావాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల విరేష్ దేవ్ అన్నారు. గురువారం టిడిపి జాతీయ కార్య దర్శి,రాష్ట్ర విద్యా, ఐటి మంత్రి నారా లోకేష్ జన్మ దిన వేడుకలను పురస్కరించుకుని కురుపాం నియోజకవర్గ కేంద్రంలో విరేష్ దేవ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.మొదటి గా కురుపాం టిడిపి కార్యాలయం ఆవరణంలో కేకు కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం స్థానిక ఆదర్శ పాఠశాల, జ్యోతీభా పూలే, కే జిబివి, జెపీ.హెచ్ ఎస్. పాఠశాలల్లో విద్యార్థులకు పెన్నులు, ప్లాంక్స్, స్టడీ మెటీరియల్స్ ను పంపిణి చేపట్టారు.అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఒక విజన్ తో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని, విద్యార్థులు అవకాశాలను అంది పుచ్చుకొని ఉన్నత స్థాయి కి చేరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం మండల కన్వీనర్ కొండయ్య, మాజీ ఎంపీపీ రమణ మూర్తి, మాజీ ఏ. ఎం. సి.చైర్మెన్ రంజిత్, టీడిపి నాయకులు చందక రామకృష్ణ ( ఆర్. కే), కర్రి శ్రీనివాసరావు,ఆకుల రమేష్, త్రిపుర, సుకేశ్ పండా, బలగ రామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు.







- కేక్ కట్ చేసి వృద్ధులకు చీరలు పంపిణి చేసి ఉచిత అన్నదానం,
- లోకేష్ గొప్ప ప్రజా నాయకుడు.

**పాడేరు,పెన్ పవర్ జనవరి 23.** అల్లూరి జిల్లా పాడేరు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమారు హుకుంపేట మండలం పాతకోట పంచాయతీ పనసపుట్టు గ్రామంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది ఈ సందర్బంగా కేక్ కట్ చేసి ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి వృద్ధులకు చీరలు పంపిణి అన్నదాన కార్యక్రమం నిర్వహించరు అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కోసం రాష్ట్ర ప్రగతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యువ నాయకుడు తాతకు తగ్గ మనవడని తండ్రికి తగ్గ తనయుడు నారా లోకేషన్నా అని యువగళం పాదయాత్ర చేపట్టి ప్రజలతో మమేకం కావడంలో తనదైన పంథాను లోకేష్ చూపారన్నారు.ప్రజా సమస్యలు చూస్తూ,రాజకీయ ఒత్తిళ్లతో సామాన్యులు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో 226.రోజులు పాటు 3132.కిలోమీటర్ల పాదయాత్ర చేసి స్వయంగా తెలుసుకున్నారు.గత వైసీపీ ప్రభుత్వం యువగళం పాదయాత్రలో పెట్టిన ఇబ్బందులను సైతం అదిగమించి తాతకు తగ్గ మనవడిగా తండ్రికి తగ్గ తనయుడిగా,అఖిలాంధ్ర ప్రజల అభిమానాన్ని చూరగొని,ప్రజాసేవకై అనునిత్యం అంకితభావంతో పనిచేస్తున్న యువనాయకుడన్నారు.
ఐటీ అభివృద్ధికి నాడు చంద్రబాబు ఎంతో కృషి చేశారని,నేడు స్కిల్,ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.అన్ని రంగాల్లో చంద్రబాబే మనకు స్ఫూర్తి అని,చంద్రబాబు గొప్ప విజనరీ నాయకుడు అని కొనియాడారు. చంద్రబాబు హయాంలోనే ఏపీ అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. గత 5 ఏళ్లు చీకట్లో మగ్గిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ నేతృత్వంలో శుభసూచికలు కనిపిస్తున్నాయన్నారు.లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు,రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కొట్టగూల్లి సుబ్బారావు,టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు,మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు, ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం,బాకురీ సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం, అందిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ,శోభకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు,ఎంపీటీసీ కొమ్మ రమ, పద్మపురం ఎంపీటీసీ కిల్లో సాయిరామ్,మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్,టీడీపీ మహిళా నాయకులు సాగర సత్యవతి, పెనుమల నిర్మల ద్రౌపతి, టీడీపీ నాయకులు భాస్కిబారికి రవి,బాబురావు, త్రినాధ్ మురళి సాగర్, సుమన్, రాంబాబు, శ్యామ్ బిడ్డ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవారావు తదితరులు పాల్గొన్నారు





# లోకేష్ బాబు జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ విప్..







**గుమ్మలక్ష్మీపురం జనవరి 23, పెన్ పవర్:** కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలంలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ %ఊ% విద్యాశాఖ మంత్రివర్యులు, నారా లోకేష్ జన్మదినం సందర్భంగా గుమ్మలక్ష్మీపురంలో ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ %ఊ% కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తున్న లోకేష్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా గుమ్మలక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎమ్మెల్యే నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అలాగే గుమ్మలక్ష్మీపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు, పండ్లు అందించడం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెరేడ్ గ్రౌండ్స్ పరిశీలించిన సబ్ కలెక్టర్





**పాడేరు,పెన్ పవర్ జనవరి 23.** ఈ నెల 26.న జరగనున్న భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక సిఎహెచ్ పాటశాల మైదానంలో వేడుకలు నిర్వహించనున్న పెరేడ్
గ్రౌండ్ ను సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్ గురువారం పరిశీలించారు.గణతంత్ర వేడుకలకు అతిథుల ఆహ్వానం,వేదిక,పోలీసు కవాతు,విద్యార్ధుల కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన,ఇతర విన్యాసాలు,అతిథుల సీటింగ్, తదితర ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు.
ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ త్రినధారావు నాయుడు,డిఇఇ ధ్రువకుమార్,డిఆర్ డిఎ పిడి వి.మురళి,డిపిఆర్ఓ గోవింద రాజులు,తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల సంఘం అధ్యక్షులు, బొత్తాడ గౌరీ శంకర్రావు చేతుల మీదుగా చేప పిల్లలు పంపిణీ.





**గుమ్మలక్ష్మీపురం జనవరి 23, పెన్ పవర్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఐటీడీఏ..ప్రాజెక్ట్ ఆఫీసర్ వారి ఆదేశాల మేరకు, ప్రత్యేక కేంద్ర సహాయ నిధులతో - గిరిజన ఉప ప్రణాళిక పథకం ( ఎస్. సి. ఏ టు టి ఎస్ ఎస్ పథకం ) లో, 100 శాతం సబ్సిడీలో, ఫింగర్లింగ్స్ సైజు (80-10 ఎం ఎం ) కట్లా, రాగండి, ఎర్ర మైలు, జాతికి చెందిన 40,000 చేప పిల్లలు ప్యాకెట్లను ఉచితంగా 16 మంది గిరిజన మత్స్య రైతులకు పార్వతీపురం మండలం జిల్లా, మత్స్యశాఖ అధికారి వేముల. తిరుపతయ్య ఆధ్వర్యంలో, సర్పంచుల సంఘం అధ్యక్షులు బత్తారు శంకర్రావు, గురువారం పంపిణీ చేసి, చెరువుల్లో పిల్లలను విడుదల చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచ్ గౌరీ శంకర్రావు మాట్లాడుతూ... గిరిజన మచ్చ రైతులకు జీవనోపాధి, లబ్ధి చేకూరడంతో పాటు ప్రభుత్వం అంతిమ లక్ష్యమైన మహిళా సాధికారిక, ఆర్థిక భద్రత, స్వయం ఉపాధి కల్పన నెరవేరుతుందని, అందుకుగాను ఈ అవకాశాన్ని గిరిజన మత్స్య రైతులు చదివినాయోగం చేసుకోవాలని అన్నారు. అదే రోజు గుమ్మలక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలో గల కోనేటి చెరువులో చేప పిల్లలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి, సర్పంచ్ గౌరీ శంకర్రావు తో పాటు, వైస్ ఎంపీపీ:- ఎన్. శేఖర్, ఉప సర్పంచ్ :- కిషోర్, పీసా ఉపాధ్యక్షులు :- రవిబాబు, సెక్రటరీ:- ప్రసాద్, వార్డు మెంబర్ :- కృష్ణ, ఫిషరీ అసిస్టెంట్లు :- వెంగళ రాయుడు, సురేష్, వెటర్నరీ అసిస్టెంట్:- ఝాన్సీ, మరియు సచివాల సిబ్బంది గ్రామ పెద్దలు రైతులు, సంబంధిత గ్రామ సర్పంచ్ లు పాల్గొన్నారు.

# 11 వ వార్డు లో రాష్ట్ర మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 23:** టిడిపి యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు 11వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, వార్డు ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ జరిగింది,కార్యక్రమంలో వార్డ్ నాయకులు మూది అప్పారావు, బోయి శ్రీను, సిహెచ్.ఆదినారాయణ రాజు, రంగాల మంగరాజు, సింహాద్రి శేఖర్ కడుపుట్ల చిన్నారావు, పచ్చిపాల శ్రీను,బర్రి సూర్యనారాయణ, లింగం సత్యనారాయణ,కొల్లిఎర్రాజీ రావు, లోడగల రమణ, గొలగాని రాంబాబు, నింగ బోతు అప్పారావు, అరసాడ కిషోర్, ప్రకాష్ నాయుడు, పిట్ట దేముడు, పల్లా కృష్ణ ,బోద లక్ష్మణరావు, జగన్నాథం, కృష్ణ, రమేష్, మహిళా నాయకురాలు రేఖా జ్యోతి, రావాడ జయ, చందక లలిత, కోడూరి జ్యోతిర్మయి, సీత, ఎస్.కె.బేగం తదితరులు పాల్గొన్నారు,




## ఎట్టకేలకు కలెక్టరేట్ రహదారికి మోక్షం



**పాడేరు,పెన్ పవర్ జనవరి 23.** పాడేరు ప్రధాన కేంద్రంగా కొత్తగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఏర్పడిన తరువాత స్థానిక వైటిసి భవనంలో కలెక్టరేట్ తో పాటు పలు కార్యాలయాలు ఏర్పాటు చేసారు అయితే కలెక్టరేట్ కు వెళ్ళే ప్రధాన రహదారి ఇరుకుగా, అస్తవ్యస్తంగా,గోతులతో కూడి ప్రమాద భరితంగా ఉండేది. తలారిసింగి కూడలి నుండి కలెక్టరే కు వెళ్లి రావడానికి ఉద్యోగులు,సందర్శకులు చాలా ఇబ్బంది పడేవారు. జిల్లాకు మొదటి కలెక్టర్ గా విచ్చేసిన సుమిత్ కుమార్ ఆ రహదారిని రెండు అడుగుల మేర తాత్కాలికంగా విస్తరించడంతో కొంత ఉపశమనం కలిగింది. ఐనప్పటికీ గోతుల రహదారిలో వాహనాలు తరచూ మరమ్మత్తులకు గురవుతూ ఉండడంతో అనేకులు ఇబ్బందులు పడేవారు.ప్రస్తుత కలెక్టర్ దినేష్ కుమార్ చొరవతో రహదారిని బిటి రహదారిగా పునర్నిర్మాణంగా వించడంతో వారి ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించింది.






ఈ పనులను ఉపాధి హామీ పథకం కింద రూ 40.లక్షలతో పునర్నిర్మిస్తున్నట్లు కలెక్టర్ ఎఎస్.దినేష్ కుమార్ వివరించారు.ఈ సందర్భంగా పలువురు కలక్టరేట్ అధికారులు,సిబ్బంది, సందర్శకులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## కొత్తపల్లి జలపాతం 24.నుండి 27.వరకు మూసివేత.

- కొత్త హంగులు రూపొందించుబోతున్న కొత్తపల్లి జలపాతం.
- ఐటీడీఏ పి.ఓ.వి.అభిషేక్ వెల్లడి.






**పాడేరు,పెన్ పవర్ జనవరి 24.** అల్లూరి జిల్లా పాడేరు
జి.మాడుగుల మండలం లోని ప్రముఖ పర్యాటక కేంద్రం కొత్తపల్లి జలపాతాన్ని ఈ నెల 24.తేదీ నుండి 27.వరకు కొత్తపల్లి జలపాతాన్ని మూసి వేయడం జరుగుతోందని గురువారం పత్రిక ప్రకటనలో వెల్లడించారు.జలపాతం మూసివేసి ఆధునీకరణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు నాలుగు రోజులు పర్యాటకులను ప్రవేశం రద్దు చేయాలని కొత్త పల్లి జలపాతం సిబ్బందిని ఆదేశించారు.
పర్యాటకులు గమనించి సహకరించాలని కోరారు. జలపాతం సుందరీకరణ అనంతరం ప్రవేశం కల్పిస్తామని చెప్పారు.

## ఘనంగా రాష్ట్రమంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 23:** రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను 9,12,13, వార్డులలో ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ, జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర, విద్య, మరియు ఐటీ,శాఖల మంత్రి నారా లోకేష్ బాబుపుట్టినరోజు వేడుకలలో కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణి చేసిన, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి సన్యాసిరావు.
9వ వార్డు ఇంచార్జ్ బుడుమూరి గోవింద్.13 వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి. 12వ పార్టీ కార్యాలయంలో 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ సాయిబాబా గుడి వద్ద, 13వ వార్డు పోత్రకొండ ధర్మరావు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9 12 13 వార్డుల అధ్యక్షులు, గాడి, సత్యం, వార్డు ఇంచార్జి, ఒమ్మి అప్పలరాజు, పార్లమెంట్ సెక్రటరీ,ఏడువాక సన్యారావు, గోపల్లి రామకృష్ణ, భాదరు



బాలరాజు.ఒమ్మి రాజు. బుడుమూరి భూలక్ష్మి. సోనాపు సుధాకర్.నూకరాజు. వార్డు ప్రజలు నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పట్టణ ప్రణాళిక విభాగంపై ఫిర్యాదులు స్వీకరణ

**విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జీ.వీ.ఎం.సీ ఇన్ చార్జ్ కమిషనర్ డాక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 23** : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ప్రతి శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగం కు సం బంధించి ప్రజల నుండి ఫిర్యాదులను, వినతు లను స్వీకరించడం జరుగుతుందని విశాఖ జిల్లా కలెక్టర్ మరియు జీవీఎంసీ ఇన్ చార్జ్ కమిషనర్ డాక్టర్ ఎమ్.ఎన్. హరేంధిర ప్రసాద్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జివిఎంసి లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్నప్ప టికీ పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి అధికంగా ప్రజల నుండి ఫిర్యాదులు/వినతులు వస్తున్నాయని ఇన్ చార్జ్ కమీషనరు తెలిపారు.
కావున పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి ఫిర్యాదులను, వినతులను ప్రతి శుక్రవారం ఉద యం 10 గంటల నుండి పట్టణ ప్రణాళిక అధికా రులు ప్రత్యేకంగా జీవీఎంసీ ప్రధాన కార్యాల యంలోని సమావేశ మందిరంలో స్వీకరిస్తారని కమీషనరు తెలిపారు. కావున ప్రజలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్ చార్జ్ కమిషనర్ తెలియజేశారు.

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 23** :తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్య ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కో-ఆ పరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశాఖ లోక్ సభ సభ్యులు కేక్ కట్ చేసారు. అనంతరం దక్షిణ నియోజకవర్గ రాష్ట్ర ఎన్టీఆర్ సేవ చైర్మన్ సీ తంరాజు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ పాదయాత్ర తో టిడిపి పార్టీ ను విజయం దిశగా తీసుకువెళ్ళిన ఘనత లోకేష్ కే దక్కుతుందని అన్నారు.మంత్రి లోకేష్ కు విశాఖ టిడిపి నాయకులు, కార్యకర్తలు, కేడర్ నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలియజే శారు. విశాఖ కు పరిశ్రమలు తీసుకు వస్తున్న యువ నాయకుడు లోకేష్ అని కొనియా డారు కష్టకాలం లో పార్టీ నీ నడిపిన లోకేష్ కు టిడిపి అభిమానులు రుణపడి ఉంటారు. ప్రజల కోసం రాష్ట్రం అంతటా నడిచి కష్టాలు తెలుసు కున్న నాయకుడు లోకేష్. రాష్ట్రం కోసం వైసిపి నుండి ఎన్నో కష్టాలు ఎదుర్కొని కోటి మంది సభ్యుల ను చేర్పించారని అన్నారు,రాష్ట్ర కో-ఆ పరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జీ మా ట్లాడుతూ లోకేష్ జన్మ దిన వేడుకలు జరుపు కోవటం సంతోషంగా ఉందని అన్నారు.రక్త దా నం చేస్తున్న యువత కు ధన్యవాదాలు తెలిపా రు.చంద్రబాబు పార్టీ కోసం ఎంత కష్టపడి నడిప రో, అంతకు మించి పార్టీ ఎదుగుదల కు లోకేష్ కృషి చాలా ఉందని చెప్పారు. 15 ఏళ్ల కష్టం తో సొంతం గా ఎదిగిన నాయకుడు లోకేష్ అని అ న్నారు సుకుమారం గా బ్రతికే అవకాశం ఉన్నా కూడా ప్రజలు కోసం యువగళం నిర్వహించా రు అని అన్నారు మంగళగిరి లో అధిక మెజార్టీ తో గెలిచి యువత కు ఆదర్శంగా నిలిచారు. రాబోయే రోజుల్లో టిడిపి కి ఆశ కిరణం లోకేష్ అని పేర్కొన్నారు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ లోకేష్ బాబు కు జన్మ దిన శుభాకాంక్షలు. యు వగళం తో యువత లో చైతన్యం తీసుకు వచ్చి న నాయకుడు.ఇంత పెద్ద ఎత్తున్న అభిమాను లు కార్యకర్తలు రావటం చాలా సంతోషం గా ఉందని అన్నారు .

ఈ కార్యక్రమంలో భీమిలి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు, అక్కరమాని విజ య నిర్మల,జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరా వు, ముక్కా శ్రావణి టిడిపి నాయకులు రాజ మండ్రి నారాయణ, వెల్లంకి శ్రీ భరత్, లోడగల కృష్ణ, వి ఎస్ ఎన్ మూర్తి యాదవ్, గొంప కృష్ణ, వానపల్లి గాయత్రీ ఫణి కుమారి , ఎర్నాగుల జగదీష్, మజ్జిత్రినాధరావు,ఈతలపాక సుజాత, కోయిలాడ వెంకటేష్,దాసన సత్యనారాయణ

విల్లూరి చక్రవర్తి,అక్కిరెడ్డి జగదీష్,బుచ్చా రామ్ రెడ్డి పొడుగు కుమార్, కోట నరేష్, జిల్లా తెలు గు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంత లక్ష్మి, జిల్లా తెలుగు అధ్యక్షుడు వలిశెట్టి తాతా జీ, కేదారి లక్ష్మి, జిల్లా బీసీ సెల్ చైర్మన్ తమ్మిన విజయ్ కుమార్, గొర్లె అప్పారావు, సనపల కీర్తి, సనపల వరప్రసాద్, కుట్టా కార్తిక్, జఫ్ రూల్లా, సారిపల్లి మహేష్ ,మైలపల్లి శ్రీనివాసరావు, వాన పల్లి సత్య, బుచ్చరామిరెడ్డి, కోరాడ చిన్న, గణ గల్లా సత్య, తోట శ్రీదేవి,పీవీ లక్ష్మి శివ ప్రసాద్, దువ్వాడ లక్ష్మి భార్గవి,తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ పరుగు పరీక్షలో అపశృతి

**సొమ్మసిల్లిన కానిస్టేబుల్ అభ్యర్థి చికిత్స పొందుతూ మృతి**





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, జనవరి 23:** ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాలకు విశాఖపట్నం, కైలాసగిరి పోలీసు మైదానంలో ఈరోజు చేపట్టిన పీ.ఎం.టి /పి.ఈ.టి. పరీక్షల్లో పాల్గొన్న అభ్యర్థి, అస్వస్థతకు గురై, అపస్మారక స్థితికి చేరుకొని, విశాఖపట్నం అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్లు గా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

విశాఖపట్నం, రవీంద్ర నగర్, పాత డైరీ ఫారం ప్రాంతానికి చెందిన కేటగాని వెంకట శ్రావణ్ కుమార్ (24 సం.,లు) అనే వ్యక్తి జనవరి 23న పోలీసు మైదానంలో నిర్వహించిన పీ.ఎం.టి / పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారన్నారు. పీ.ఎం.టి / పి.ఈ.టి. పరీక్షల్లో ప్రాధమిక అర్హత పరీక్ష అయిన 1600 మీటర్ల పరుగులో పాల్గొని, అస్వస్థతతకు గురై, అపస్మారక స్థితికి చేరుకున్నారన్నారు.వెంటనే పోలీస్ యూనిట్ డాక్టర్ తభసుమ్ ఆరా, గుల్లేపల్లి పీహెచ్సీ ప్రభుత్వ డాక్టర్ దమయంతి మరియు వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది తక్షణమే స్పందించి, ప్రాధమిక చికిత్సను అందించారన్నారు. ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా అభ్యర్థి ఆరోగ్య పరిస్థితిని గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ లో విమ్స్ ఆసుపత్రికి తరలించి, వైద్యం అందించారన్నారు. అయినప్పటికీ, అభ్యర్థి ఆరోగ్యం మెరుగు కాకపోవడంతోఅతని అక్క భారతి మరియు స్నేహితుల అభ్యర్థన మేరకు అపోలో ఆసుపత్రికి తరలించి, వైద్యం అందించారన్నారు.

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా విమ్స్ ఆసుపత్రిని సందర్శించి, చికిత్స పొందుతున్న కేటగాని వెంకట శ్రావణ్ కుమార్

ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులతో మాట్లాడి, వైద్యుల సూచనలతో విశాఖపట్నంలోని అపోలో ఆసుపత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించామన్నారు. అంతేకాకుండా, వారి కుటుంబ సభ్యులకు అండగా ఉండి, సహాయ పడేందుకు ఆర్ఎస్ఐ భవాని ప్రసాద్ మరియు మెడికల్ లైసెన్ ఆఫీసర్ శ్రీనివాసరావు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ నియమించారు. కేటగాని వెంకట శ్రావణ్ కుమార్ (24 సం.,లు) విశాఖపట్నంలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ జనవరి 23న మధ్యాహ్నం 14.51 గంటల సమయంలో మరణించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా.

# వాడ వాడలా రాష్ట్ర మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

**10 వ వార్డు టిడిపి సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో యువ నాయకునికి శుభాకాంక్షలు**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 23:** రాష్ట్ర విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి టీడీపీ ప్రధాన కార్యదర్శి, యువగళం రధ సారధి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు తూర్పు నియోజకవర్గం10వ వార్డు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించామని వార్డు ప్రధాన కార్యదర్శి కేతా సత్యనారాయణ. విశాఖ పార్లమెంటరీ పార్టీ బిసి సెల్ అధికార ప్రతినిధి బలగ సుధాకర్. పార్టీ సీనియర్ నాయకురాలు తులసి పార్వతి.మహిళాఅధ్యక్షురాలు కిల్లంపల్లి రమణి.ఆధ్వర్యంలో వార్డులో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ కార్యక్రమంలో సీనియర్ నాయుకులు మాణిక్యలరావు. సత్యనారాయణ.కొండమ్మ, బుజ్జమ్మ,వరలక్ష్మి,రమ, సునీత,దుర్గ ,మనమ్మ ,సంధ్య, రామచంద్రరావు,చిన్నా కనకమహాలక్ష్మి,రాజు, ముత్తురాజు,కుర్మారావు, తవిటినాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.....







**జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర.....**

**నాతవరం పెన్ పవర్ ( జనవరి 23):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. గురువారం నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పశు పోషకులకు ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించడంతో పాటు పశు సంవర్ధక రంగాన్ని మరింత మెరుగుపరిచే క్రమంలో వివిధ నూతన పథకాలను ప్రవేశపెట్టి తోడ్పాటును అందిస్తుందన్నారు. అందులో భాగంగా గోకులం, బహువార్షిక పశుగ్రాస క్షేత్రాలు, పశు భీమా, రాయితీపై ఇన్పుట్స్ సరఫరా, పశు కిసాన్ క్రెడిట్ కార్డులు, సంచార పశుఆరోగ్య సేవా వాహనాలు, లింగ నిర్ధారిత వీర్యం, పిండి మార్పిడి పరిజ్ఞానం వంటి పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అనంతరం పశువైద్యాధికారి డాక్టర్ ఎస్. శరణ్య 50 పశువులకు చికిత్స అందించారు. అనంతరం పాడి రైతులకు మినరల్ మిక్చర్ ప్యాకేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తాండవ డిస్ట్రిబ్యూషన్ అధ్యక్షులు లోకారపు పుల్లయ్యనాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధ్ర గ్రామంలో పశు ఆరోగ్య శిబిరం





**గుమ్మలక్ష్మీపురం జనవరి 23, పెన్ పవర్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంరక్షణ శాఖ ఆదేశాల మేరకు తేదీ 20-01-2025 నుండి తేదీ 31-01-2025 వరకు జరుగుతున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు లో భాగంగా, గురువారం నాడు పార్వతపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం మండల పరిధిలోగల గాంధ్ర గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం డాక్టర్, పేకాపు. లక్ష్మణరావు మరియు యానిమల్ హస్బెండ్ అసిస్టెంట్( ఏ హెచ్ ఏ ) ఎం.ప్రవీణ్ సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ మండంగి. కళావతి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ, మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఉచిత ఆరోగ్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, అంతేకాకుండా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రాష్ట్రంలోని పశు పోషకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, పశువుల ఆరోగ్యానికి, ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పోషణ ఖర్చు తగ్గించడానికి ఆర్థిక అండను కలుగజేయడానికి ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అందుకు ప్రజలందరూ సహకరించాలని అన్నారు.

అదేవిధంగా ఏ హెచ్ ఎం ప్రవీణ్ మాట్లాడుతూ, నట్టల నివారణ :- క్రమం తప్పకుండా పశువులకు దూడలకు మరియు సన్న జీవాలకు నట్టల నివారణ మందు వేయించాలని, దీనివలన బరువు పెరిగి ఆరోగ్యంగా ఉండి మరియు వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుంది అన్నారు. అంతేకాకుండా వ్యాధి నిరోదక టీకాలు, బహువార్షిక పశుగ్రాసాల సాగు గురించి, పశు బీమా పథకం గురించి, గోకులం షెడ్లు గురించి పాడి రైతులకు చెప్పడం జరిగింది. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పశు పోసుకుని ఇంటి వద్దనే పశు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో పశుసంపద ఆధారంగా నియోజకవర్గానికి రెండు వాహనాల చొప్పున మొత్తం 340 సంచార పశు ఆరోగ్య వాహనాలు ద్వారా సేవలను అందించడం జరుగుతుందని అందుకు ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమానికి, దుడ్డుఖల్లు, నెల్లికిక్కువ , బీరు పాడు , గొయిపాక, చాపరాయి బిన్నిడి , రాయగడ జమ్ము , జర్న,వనకాబడి, చినగీసాడ,సచివాలయాల ఏ. హెచ్. ఏ లు మరియు పాడి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పదవతరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించండి.







**గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని.**

**పాడేరు,పెన్ పవర్ జనవరి 23.** అల్లూరి జిల్లా పాడేరు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని అన్నారు.ఐటిడిఏ పరిధిలోని 117.గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల తెలుగు,హింది,ఇంగ్లీషు ఉపాధ్యాయులకు గురువారం స్థానిక తలారిసింగ్, లోచలిపుట్టు,శ్రీకృష్ణారం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పునశ్చరణ తరగతులు నిర్వహించారు.పదవ తరగతులలో సంచాలకులు పాల్గొని మాట్లాడారు. పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా శ్రద్ద పెట్టాలని చెప్పారు.సకాలంలో పాఠ్యాంశాలను పూర్తి చేసి విద్యార్థులతో 6.విజన్ చేయించాలని అన్నారు.పదవతరగతి పాఠ్యాంశాలపై కార్యచరణ ప్రణాకలను పక్కాగా అమలు చేయాలని చెప్పారు.ప్రతీ విద్యార్థి పదవతరగతి లో ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.అదే విధంగా కెరీర్ గైడెన్సుపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ద పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రంలో 117 ఆశ్రమ పాఠశాలలకు చెందిన తెలుగు,హింది, ఇంగ్లీషు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నరు

# బెస్ట్ లీడర్ మెంబర్షిప్ అవార్డు గ్రహీత నీలాపు జోగి

**ఆంధ్ర రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి**

**ములగాడ, పెన్ పవర్, జనవరి 23** :జీ.వీ.ఎం.సీ పరిధి పశ్చిమ నియోజకవర్గ పారి శ్రామిక ప్రాంతంలో గత కొంతకాలంగా జరుగు తున్న టి.డి.పి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అత్యధిక సభ్యత నమోదు చేసినటువంటి వారి కి గురువారం లోకేష్ జన్మదిన వేడుకలు సంద ర్భంగా ఎం.పీ భరత్, ఎమ్మెల్యే గణబాబు చేతు ల మీదుగా నీలాపు జోగి అవార్డు అందుకు న్నా రు, 62 వ వార్డు 131 వ బూతు నెంబర్లో అత్య ధికంగా సభ్యత నమోదు జరగబడింది ఈ సభ్యత నమోదు మాజీ కార్పొరేటర్ అభ్యర్థి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి,అహర్నిశలు పార్టీ బలోపేతానికి కృషి చేసి,తన కుటుంబము పార్టీ రెండు ఒకటేనని భావించే వ్యక్తి, ఇటువంటి వ్యక్తికి అవార్డు రావడం ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, జోగి మాట్లాడుతూ పార్టీకి ఎప్పుడు బద్ధుడిని అయ్యి ఉంటూ ప్రజా సేవకే అంకితమై ఉంటానని తెలిపారు.





## చింతపల్లి మండల కేంద్రంలో అట్టహాసంగా
# నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**చింతపల్లి పెన్ పవర్ జనవరి23:-** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలను ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు సూచనలతో చింతపల్లి మండల కేంద్రంలో తెదేపా నాయకుడు పూజారి నారాయణమూర్తి మరియు పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మండల కేంద్రంలోని ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో లోకేష్ పేరిట ప్రత్యేక పూజలు జరిపించారు. ప్రాంతీయ ఆసుపత్రిలో బాలింతలు, రోగులకు రొట్టెలు, పండ్లు, పాలను పంచిపెట్టారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులను పంచిపెట్టడంతో పాటు విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో టిడిపిను అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారన్నారు. కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన మొదటి నాయకుడు నారా లోకేష్ అని కొనియాడారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్న యువ నాయకుడు మరిన్ని పదవులు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసే విధంగా ఆ దేవదేవుడు ఆయనకు ఆశీస్సులు అందించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కంకిపాటి రాములమ్మ, మాజీ ఎంపీటీసీ లకె అప్పారావు, పూజారి శ్రీరాములు, మోహన్, ముvvల సత్తిబాబు, కంకిపాటి నాని, చంటిబాబు, టిడిపి అభిమానులు, యువత పాల్గొన్నారు.

# జనమన్ గృహాల నిర్మాణాలను వేగవంతం చేయ్యండి.



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 23:** ప్రధానమంత్రి జనమన్ గృహల నిర్మాణాలను వేగవంతం చేసి 4 రోజుల్లో పేమెంట్ పొందాలని పాడేరు గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బి. బాబు అన్నారు. మండలంలోని డౌనూరు పంచాయితీ శివారు నున్న తురబాల గెడ్డ, బచ్చింత గ్రామాలలో పర్యటించి ఆయా ఆదివాసీ (పివిటిజి) లబ్దిదారులు నిర్మిస్తున్న వివిధ దశల్లో ఉన్న "జనమన్ "పథకం ఇళ్ల నిర్మాణాలను గురువారం పి. డి బాబు హౌసింగ్ మండల ఏ ఈ గోవింద్, సిబ్బందితో ఆయన తనిఖీ చేశారు. వివిధ దశల్లో నిర్మాణాలు చేసిన పలువురు పివిటిజి లబ్ధిదారుల గృహాలను పరిశీలించిన పిడి వారితో సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసి కల్పిస్తున్న ఈ ప్రత్యేక పథకం ఇళ్లను లబ్ధిదారులందరు నెలాఖరు లోగా పూర్తి చేసుకోవాలని పిడి తెలియజేసారు. కట్టిన ఇళ్లకు సిబ్బంది తనిఖీ చేసిన 4 రోజుల్లోనే మీకు రావాల్సిన పేమెంట్ అకౌంట్ లో జమ చేస్తామని ఎటువంటి ఆలస్యం చెయ్యమని ఆయన లబ్భిదారులకు తెలిపారు. మండలానికి 591 జన్ మన్ పథకం తో పివిటిజిలకు ఇళ్ళు మంజూరు అయ్యినట్టు ఈ సందర్భంగా గ్రామస్తులకు తెలిపారు. వీటిలో డౌనురు పంచాయతీలో 50 ఇళ్ళు మంజూరు కాగా, వీటిలో 45 ఇళ్ళు ప్రోగ్రాస్ లో ఉన్నట్టు తెలిపారు. ఈ పి డి పర్యటనలో హౌసింగ్ డేటా ఎంట్రీ అధికారి దినేష్, వర్క్ ఇన్స్పెక్టర్ గిరీష్ పాల్గొన్నారు.

## రింతాడ పంచాయతీ ఏబులంలో స్కూల్ లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**గూడెంకొత్తవీధి/చింతపల్లి పెన్ పవర్ జనవరి 23:-**
రింతాడా పంచాయతీ, ఏబులం ఎంపీపీ స్కూల్ నందు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారి జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

స్కూల్ పిల్లలతో కేక్ కట్ చేసి నోట్ బుక్స్ పెన్నులు ఇవ్వడం జరిగింది.చంద్రబాబు పార్టీ కోసం ఎంత కష్టపడి నడిపరో, అంతకు మించి పార్టీ ఎదుగుదల కు లోకేష్ కృషి చాలా ఉందని చెప్పారు. 15 ఏళ్లు కష్టంతో సొంతం గా ఎదిగిన నాయకుడు లోకేష్ అని అన్నారు సుకుమారం గా బ్రతికే అవకాశం ఉన్నా కూడా ప్రజలు కోసం యువగళం నిర్వహించారు నిలిచారు. రాబోయే రోజుల్లో టిడిపికి ఆశకిరణం . యువగళంతో యువతలో చైతన్యం తీసుకు వచ్చిన నాయకుడు ఈ కార్యక్రమం టీడీపీ మండల క్లస్టర్ ఇంచార్జి పాండురాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఒండ్రంగి సత్యనారాయణ. జనసేన పార్టీ నాయకులు వీర వెంకట్. కొయ్యం ఇమ్మానుయేల్. సోషల్ ఐటీ పాల్గొన్నారు

# పర్యాటక రంగంలో మోడల్ సిటీగా విశాఖ





- తగిన ప్రణాళిక, కార్యాచరణతో మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టాలి
- జిల్లా అధికారులతో జరిగిన సమీక్షలో రాష్ట్ర టూరిజం శాఖ ఎండీ ఆమ్రపాలి
- డీ.పీ.ఆర్ లకు అనుగుణంగా రాష్ట్ర స్థాయి నుంచి తగిన సహకారం అందిస్తామని వెల్లడి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్టణం, జనవరి 23 :**ప్రపంచ స్థాయి ప్రమాణాలు పాటిస్తూ విశాఖ పట్టణంలో పర్యాటకపరమైన అవకాశాలను కల్పించాలని, ఆ రంగంలో విశాఖను మోడల్ సిటిగా తీర్చిదిద్దాలని రాష్ట్ర టూరిజం శాఖ ఎం.డీ ఆమ్రపాలి సూచించారు. పర్యాటక ప్రాజెక్టులు, ప్రణాళికల రూపకల్పన, మౌలిక వసతుల ఏర్పాటు, భవిష్యత్తు కార్యాచరణ తదితర అంశాలపై ఆమె జిల్లా అధికారులతో సమీక్షించారు. వీఎంఆర్డీఏ మీటింగు హాలులో టూరిజం, పోర్టు, వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, జీసీసీ, అటవీ శాఖ, జూ, వివిధ ప్రయివేటు స్పోర్ట్స్ కాంప్లెక్సుల ప్రతినిధులు, హోటళ్ల నిర్వాహకు లు, టూరిజం కౌన్సిల్ సభ్యులతో గురువారం ఉదయం ఆమె ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అడ్వెంచర్, టెంపుల్, బీచ్, కల్చరల్, ఎకో, వైల్డ్ లైఫ్, మెడికల్, బోటింగ్, యాచింగ్, క్రూయిజ్ టూరిజం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చిం చారు. క్రూయిజ్ టూరిజంకు సంబంధించి పోర్టు ఆధ్వర్యంలో ప్రత్యేక టెర్నినల్స్ నిర్మించాలని, దానికి తగ్గ వసతులు సమకూర్చాలని సంబం ధిత అధికారులకు ఆమె సూచించారు. సువిశా లమైన తీరం ఉన్నందున ఇప్పుడు ఉన్న బీచ్ లకు అనుబంధంగా అదనపు బీచ్ లను అభివృ ద్ధి చేయాలని, దానికి తగిన ప్రణాళికలు రూపొం దించాలని చెప్పారు. కంబాల కొండ, గంభీరం, తాటిపూడి రిజర్వాయర్లలో బోటింగ్ అవకాశాల పై దృష్టి సారించాలని, జూ పార్కులో అదనపు హంగులు కల్పించాలని చెప్పారు. కొత్త ప్రాజెక్టు ల రూపకల్పనకు సంబంధించి అందరికీ ఆమోద యోగ్యమైన ప్రణాళికలు రచించాలని, బడ్జెట్ ప్రతిపాదనలు పంపించాలని ఆమె పేర్కొన్నారు. డీపీఆర్ లు, స్థానిక అవకాశాలకు అనుగుణంగా రాష్ట్ర స్థాయి నుంచి సహకారం అందిస్తామని ఆమె చెప్పారు. జాతీయ, అంతర్జాతీయ పర్యా టకులు ఎక్కువ రోజులు విశాఖలో బస చేసే విధంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలని, పర్యాటక ప్రాంతాల్లో విరివిగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని, పర్యాటకుల కు అన్ని రకాల వసతులు కల్పిస్తూ వారిని ఆక ర్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు.పీ.పీ.పీ. విధానంలో అభివృద్ధి ప్రాజెక్టులు,వీ.ఎం.ఆర్డీ.ఏ కమిషనర్ సమావేశంలో భాగంగా వీఎంఆర్డీఏ పరిధిలో ఇప్పటికే నడుస్తున్న ప్రాజెక్టులు, భవి ష్యత్తులో చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి మెట్రో పాలిటన్ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ పీపీటీ ద్వారా వివరించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పీపీపీ విధానంలో పలు ప్రా జెక్టులు చేపట్టనున్నామని పేర్కొన్నారు. కైలాసగిరిపై నేచర్ కాటేజస్, బీచ్ వ్యూ కేఫ్ ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఫైవ్ స్టార్ మోడల్ లో ఆధునిక వసతులతో కూడిన కన్వెన్షన్ సెం టర్, రుషికొండ వద్ద హేబిటేట్ సెంటర్, మధురవాడలో అర్బన్ ఎంటర్ టైన్మెంట్ జోన్, మెడికల్ టూరిజం కాన్సెప్టో భాగంగా అనకాపల్లిలో సూ పర్ స్పెషాలిటీ ఆసుపత్రి, విజయనగరంలో అ ధునాతనమైన వసతులు, హంగులతో కూడిన కన్వెన్షన్ సెంటర్, కాపులుప్పాడలో నేచురల్ హిస్టరీ పార్కు, మ్యూజియం ఏర్పాటు చేయను న్నట్లు వివరించారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాల నిర్వహణ, బహుళ ప్రయోజనాల దృష్ట్యా సుమారు 15 నుంచి 20 ఎకరాల విస్తీ ర్ణంలో ఐదు వేల మందికి సరిపడా ఉండేలా అతి పెద్ద మల్టీ మోడల్ కన్వెన్సన్ సెంటర్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. కొండప్రాంతాల్లో ఎకో టూరిజం రిసార్టులు, తాటిపూడి, గంభీరం లాంటి ప్రాంతా ల్లో బోట్ క్లబ్ లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక లు సిద్ధం చేశామన్నారు. అలాగే బహుల ప్రయో జనాలు, బహుళ మార్కెటింగ్ అవకాశాలను దృష్టిలో ఉంచుకొని మెగా అమ్యూజ్మెంట్ పా ర్కును నెలకొల్పేందుకు యోచిస్తున్నట్లు కమిష నర్ విశ్వనాథన్ పేర్కొన్నారు.పోర్టు, అటవీ,జీ.సీ సీ,ఇతర విభాగాల ఆధ్వర్యంలో వివిధ ప్రాజెక్టు లు చేపట్టనున్నట్లు ఆయా శాఖల ఉన్నతాధికా రులు ఎం.డీ.కి వివరించారు. క్రూయిజ్ టూరిజం లో భాగంగా టెర్మినల్స్ నిర్మించేందుకు ప్రతిపాద నలు సిద్ధం చేసినట్లు పోర్టు అధికారులు తెలిపా రు. జీసీసీ ఎండీ కల్పనాకుమారి మాట్లాడుతూ జీసీసీ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి బ్రాండింగ్ కల్పిస్తామని, టూరిజంలో భాగంగా ఉత్పత్తు లను అన్ని రకాల హోటళ్లు, రిసార్టులకు పంపించే విధంగా ఒప్పందాలు చేసుకుంటామని చెప్పా రు. అరకు కాఫీకి మరింత గుర్తింపు తీసుకొచ్చే లా చర్యలు తీసుకుంటామని, అరకు ప్రాంతం లోని కాఫీ తోటల్లో ఎక్స్ పీరియన్స్ సెంటర్ నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జూ పార్కులో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని, విదేశాల్లో మాదిరిగా ఆధునిక హంగులు కల్పిస్తామని క్యూరేటర్ మంగమ్మ చెప్పారు.


ఈ సమావేశంలో రాష్ట్ర టూరిజం అధికారులు, పోర్టు, జీసీసీ, టౌరిజం కౌన్సిల్ ప్రతినిధులు, జి ల్లా టూరిజం అధికారిణి జ్ఞానవేణి, డీ.వీ.ఎం జగదీష్, ప్రయివేటు సంస్థల నిర్వాహకులు, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన ప్రాంత సమస్యలపై అమరావతి సచివాలయానికి
# బోండ్ల చిరంజీవి అర్జీ. స్పందించిన ఆరోగ్యశాఖ మంత్రి.



- సమస్యలనుపరిష్కరిస్తామంటు గిరిజన సంక్షేమ శాఖ నుండి చిరంజీవికి తిరిగి లేఖ





**గూడెం కొత్త వీధి / చింతపల్లి పెన్ పవర్ జనవరి 23:-**
గూడెం కొత్తవీధి మండలం

బీజేపీ నాయకులు బోండ్ల చిరంజీవి అమరావతి సచివాలయానికి వెళ్ళి 11నవంబర్ 24గిరిజన ప్రాంత లో పలు సమస్యలపై
అర్జీ పెట్టడం జరిగింది. అర్జీ పెట్టిన సమస్యలు పరిశీలనలోకి తీసుకుని పరిష్కరిస్తామంటు గిరిజన సంక్షేమ శాఖ నుండి తిరిగి చిరంజీవికి లేఖ అందింది అని ఆయన పత్రికకు తెలియజేశారు. చిరంజీవి మాట్లడుతూ. నా వంతు భాద్యతగా కొన్ని సమస్యలు పరిష్కరించాలనివిద్యశాఖకు ఆరోగ్య శాఖమంత్రివారిని కలసి అర్జీ సమర్పించడం జరిగింది. అందులో.

ఏజెన్సీ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో డిస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలి. పాఠశాలలో వ్యక్తిగత మరుగు దొడ్లు రన్నింగ్ వాటర్ సదుపాయం. అదనంగా మరుగుదొడ్ల నిర్మాణం.

విద్యార్థి విద్యార్థినులు తరచువస్తున్నా ఆరోగ్యసమస్యలను నివారించుటకొరకు ఆరోగ్య సిబ్బందిని నియమించి. ఆరోగ్య పరీక్షలు చేసి సరైన వైద్యం అందించి గిరిజన బిడ్డలను కాపాడాలని కోరడం జరిగింది. అలాగే గతంలో మాదిరిగా విద్యార్డులకు కాస్మోటిక్స్. విద్యార్డులకు ప్రభుత్వం అదేశించాలి.

అలాగే. ఏజెన్సీ లో సికిల్ సెల్ ఎనీమియా తో బాధపడుతున్న వారికి మందుల కొరత ట్రీట్ మెంట్ సకాలంలో అందేలా ప్రభుత్వ దవాఖానకు ఆదేశించాలని కోరడం జరిగింది మరియు. ఎవరైతే డయాలసిస్ పెషే%శీ%ట్స్ వున్నారో వారికి పాడేరులో డయాలసిస్ సెంటర్ అందుబాటులోకి తీసుకునిరావాలని కోరుతూ. గ్రామాలలో నిర్మాణం జరుగుతున్న రోడ్ల విషయంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ క్లియరెన్స్ కోరకు ప్రభుత్వమే స్పందించి అడ్డంకులు లేకుండా చొరవతీసుకోవాలని. అర్జీ సమర్పిస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లోముఖ్యమంత్రి. ఉపముఖ్య మంత్రి తో పాటు దేశ గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారి ఫోటో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని. అర్జీ సమర్పించగా నేను పెట్టిన దరఖాస్తు రేఖ. న%శీ%. బి6/958/2025 తేది. 08./01/2025న ప్రభుత్వం పరిశీలించి తదుపిమ్మట 400ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చెయ్యుటకొరకు ప్రభుత్వం ప్రతిపాదనలు పంపడ%శీ% జరిగినది. 117ఆశ్రమ పాఠశాలలకు మరియు 49 పోస్ట్ మెట్రిక్ కాలేజ్ హాస్టల్ నందు మరుగు దొడ్లు రన్నింగ్ వాటర్ సదుపాయం కలదు. గ్రామ సచివాలయంలో వున్న ఏఎన్ఎం అందరును 117 ఆశ్రమ పాఠశాల మ్యాప్ చెయ్యడం జరిగినది. మెడికల్ ఆఫీసర్స్ కూడా తరచూ ఆశ్రమ పాఠశాలలకు వెళ్ళి విద్యార్థులయొక్క ఆరోగ్యలపై సమీక్షించి పరీక్షలు నిర్వహించడం జరుగుచున్నది. మరియు గతంలో మాదిరిగా జిసిసి వారి ద్వారా విద్యార్థి.విద్యార్థినులకు డబ్బులు. నూనె మొదలగు కాస్మోటిక్స్ వస్తువుల రూపంలో ఇచ్చుటకు ప్రభుత్వం చిరంజీవి అర్జీ ప్రకారం జిసిసి ప్రతిపాదనలు పంపడం అయినది తదుపరి పభుత్వం వారినుండి ఉత్తర్వులు వచ్చిన పిదప తదనుగుణంగా అమలుచెయ్యబడును విద్యార్డులకు గత సంవ్సరంనకు అదనంగా బట్టలు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఇచ్చుట జరిగినది.

అన్ని ఆశ్రమ పాఠశాల లో. మరియు. ప్రభుత్వ కార్యాలయాల్లో గౌరవనియులైన శ్రీ ప్రధాన మంత్రి వారి ఫోటో ను ఏర్పాటు చెయ్యమని అదేశించడమైనది. అంటూ బోండ్ల చిరంజీవి అనునెను అమరావతి సచివాలయంలో పెట్టిన అర్జీ పరిశీలించి ప్రతిపాదనకు వచ్చినది అని గౌరవనీయులైన ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయం నుండి మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయం అలాగే ఐటీడీఏ ప్రాజెక్టు కార్యాలయం నుండి మీరు పెట్టిన సమస్యలు పరిష్కరిస్తామంటు నాకు గిరిజన సంక్షేమ శాఖ నుండి లేఖ అందినది అని చిరంజీవి మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రభుత్వం స్పందించిన తీరుకు విద్య వైద్య శాఖ మాత్యులకు. కలెక్టర్గారికి. పీవో గారికి. గిరిజన సంక్షేమ శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు .

# పోలీసు స్టేషన్ ,తాసిల్దార్ భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన





● విజయనగరం జిల్లా కలెక్టర్ డా. బి.ఆర్.అంబే ద్కర్,

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవ రి 23** :విజయనగరం పట్టణంలో 3వ పట్టణ పోలీసు స్టేషన్ మరియు తాసీల్దార్ కార్యాలయ భవ నాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణకు జిల్లా కలెక్టరు డా.బి.ఆర్.అంబేద్కర్, ఐఏఎస్ గారు మరియు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీ ఎస్ సంయుక్తంగా జనవరి 23న స్థల పరిశీలన చేశారు.విజయనగరం పట్టణంలోని కనపాక సర్వే నంబరు 15/1 లో గల సుమారు ఎకర స్థలంను జిల్లా కలెక్టరు డా.బి.ఆర్.అంబే ద్కర్, ఐఏఎస్ మరియు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్ సంయుక్తంగా సందర్శించి, స్థల పరిశీల న చేశారు. ఈ ఎకరా స్థలంలో 3వ పట్టణ పోలీ సు స్టేషన్ మరియు తాశీల్దార్ కార్యాలయ నిర్మా ణాలు చేపట్టేందుకు అనుకూలంగా ఉన్నట్లుగా నిర్ధారించారు. స్థలమునకు సంబంధించిన వివ రాలను తాసిల్దార్ కూర్మనాథరావును అడిగి తెలుసుకున్నారు. స్థలమునకు సం బంధించిన వివరాలతో స్కెచ్ రూపొందించి, హద్దులు ఏర్పా టు చేసి, పోలీసు స్టేషన్ మరి యు తాసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి ప్రతిపాదనలు చేయా లని జిల్లా కలెక్టరు డా. బి.ఆర్.అంబేద్కర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, తాసీల్దార్ కూర్మనాథరావు, ఎస్బి సిఐ ఎ.వి.లీ లారావు, రూరల్ సి.ఐ బి.లక్ష్మణరావు, ఎస్సై రా మ గణేష్ మరియు రెవెన్యూ, పోలీసుశాఖ లకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నా రు.

## 87వ వార్డ్ లో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథి గా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం



**గాజువాక :పెన్ పవర్ ,జనవరి 23**

మహా విశాఖ నగరపాలక సంస్థ 87 వార్డు పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు రాష్ట్ర కార్యదర్శి, వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ బాబు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కటింగ్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా దర్బార్ తో సామాన్యుల సమస్యలను పరిష్కరిస్తు, 'దావోస్ సదస్సు' కెళ్ళి భారీ పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువస్తూ తనదైన నాయకత్వ ప్రతిభతో తెలుగుదేశం పార్టీకి కోటికి పైగా నూతన సభ్యత్వాల నమోదులో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రాజన్ రాజు, అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, సెక్రెటరీ సత్తిబాబు సీనియర్ నాయకులు పావడ రమణమూర్తి, గెద్దాడ రాంబాబు, ఆనంద్ కుమార్, దేవుడు, ఏటీఎన్ మూర్తి, దాలయ్య, పోతల కృష్ణ, కడుపుట్ల శ్రీను, ఆదినారాయణ, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, జాన్ రమేష్,పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్డిపిఓగా బాధ్యతలు స్వీకరించిన పోతిరెడ్డి శ్రీనివాస్

● ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానంటున్న డీఎస్పీ"



**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 23 :**

ఇటీవల రాష్ట్రంలో జరిగిన సాధారణ డీఎస్పీ బదిలీల్లో భాగంగా, విజయనగరం జిల్లా బొబ్బి లి సబ్ డివిజన్ డీఎస్పీ గా విధులు నిర్వర్తిస్తున్న పి.శ్రీనివాస్ బదిలీపై నర్సీపట్నం సబ్ డివిజన్ ఎస్డిపిఓగా నియమితులయ్యారు.గురువారం నర్సీపట్నం సబ్ డివిజన్ కార్యాలయంలో డీ. ఎస్పీ జి.ఆర్.ఆర్. మోహన్ నుండి బాధ్యతలు స్వీకరించారు.అనంతరం పి.శ్రీనివాస్, కైలాస గిరి పోలీస్ గెస్ట్ హౌస్‌లో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ని మర్యాద పూర్వకంగా కలుసు కొని పూల మొక్కను అందజేశారు. ఇతర జిల్లా అధికారులు, నర్సీపట్నం సబ్ డివిజన్ పోలీసు అధికారులతో పాటు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.డీఎస్పీ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లాలో పనిచేసిన అనుభవం ఉన్నందున సబ్ డివిజన్ పరిధిలో ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అలాగే, శాంతి భద్రతలను కాపాడడం, గంజా యి అక్రమ రవాణాను నిరోధించడం, మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పటిష్ట చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు.

## నగరంలో గల సుమారు 4500 మంది ఆటో డ్రైవర్లకు శిక్షణ



● నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి



**విశాఖ క్రైమ్ బ్యూరో ,పెన్ పవర్, జనవరి 23** :విశాఖపట్నం నగరంలో రోడ్డు ప్రమాదాలను మరియు మరణాలను తగ్గించుట కొరకు, పాఠ శాల పిల్లలను రవాణా చేసే సమయంలో ఓవర్ లోడింగ్ నిరోధించడం కోసం మరియు ఇతర నేరాలను నిరోధించడం మరియు గుర్తించడం కోసం, పోలీసు మరియు ఆటో డ్రైవర్ల మధ్య మంచి సంబంధాలను నెలకొల్పాలనే ఉద్దేశంతో, నగరంలో గల సుమారు 4500 మంది ఆటో డ్రై వర్లను 16 బ్యాచ్లుగా విభజించి, ప్రతీరోజు సుమారు 250 మంది ఆటో డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

ఇందులో భాగంగా జనవరి 23 తేదీన విశాఖ పట్నం నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.ఆధ్వర్యంలో నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్, టెంపుల్ ఆఫ్ లెర్నింగ్ నందు 3వ బ్యాచ్ శిక్షణ తరగతులను గురువారం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం లో రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను, రోడ్డు ప్రమాదాలు తగ్గించుటకు చేపట్టవలసిన చర్య లను, ప్రయాణికుల పట్ల ఆటో సోదరుల నైతిక ప్రవర్తన, సమర్థవంతమైన డ్రైవింగ్ చేయడంలో గల మెలుకువలను, వాహన నిర్వహణ, ఇ న్సూరెన్స్ పాలసీ యొక్క ఆవశ్యకతను, ఆటో డ్రైవర్ల జీవనోపాధి కోసం పొదుపు ప్రాముఖ్యత, ఆటో డ్రైవర్లు చేయు సాధారణ ఉల్లంఘనలు, ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు క్షతగా త్రులను హాస్పిటల్ కు షిఫ్ట్ చేసే విధానాన్ని, గుడ్సామ్ర్ట్ అయిన కాన్సెప్ట్ ఇటీవల సి.సి ఫుటే జ్ లో నమోదైన ప్రమాద దృశ్యాలు మొదలగు అన్ని విషయాలను శిక్షణలో బోధించారు, సి.పి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లందరూ ఖచ్చితము గా యూనిఫాం ధరించాలని, అది మీకు కూడా గర్వంగా ఉండి,గుర్తింపు తెస్తుందని,ఆటో డ్రైవ ర్లందరికి ఫోటో ఐడి కార్డులు ఇవ్వడం జరుగు తుందనీ అందరూ వాటిని కూడా ధరించాలని, ఆటో మీద కూడా మీ వివరాలు కనిపించే విధ ముగా ఉండాలనీ, దేశంలో ఎక్కడా లేనివిధంగా నగర ఆటోలకు నగర పర్యాటక ప్రదేశాలు (కైలా సగిరి, ఆర్.కే బీచ్, ఎర్రమట్టి దిబ్బలు, లైట్ హైస్ కనిపించే విధముగా పెయింటింగ్ వేయించాలని ఆలోచనలో ఉన్నామని అది మీ రెవెన్యూ పెరి గేందుకు కూడా ఉపయోగ పడుతుందనీ, మీకం దరికీ సమ్మతమేనా అని అడగడం జరిగినది, త్వరలో లిమన ఆటో మన వైజాగ్ అనే వినూత్న కార్యక్రమం ప్రారంభించబోతున్నాం ,ప్రతీ ఆటో ను దాతల సహాయంతో అందముగా పెయింటిం గ్ చేయిస్తామని ,అందులో భాగముగా త్వరలో పై మూడు 01)యూనిఫాం,02)ఫోటో ఐడి కార్డు లు,03)పెయింటింగ్ తగు కార్యాచరణ తో పూర్తి చేస్తామని తెలిపారు.

ఈ శిక్షణ కార్యక్రమం లో విశాఖ సేఫ్టీ కౌన్సిల్ %డ% ట్రైనింగ్ మరియు డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ సి. బాల సతీష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బు చ్చి బాబు, ఇన్సూరెన్స్ అడ్వైజర్ సన్ని పాత్రు డు , ట్రాఫిక్ ఏ డి సి పి, ఏ.సి.పి సీ.ఐ లు మరి యు సుమారు 250 మంది ఆటో డ్రైవర్లు పాల్గొ న్నారు.





## వార్డు లో విరివిగా లోకేష్ జన్మదిన వేడుకలు





**గాజువాక :పెన్ పవర్, జనవరి 23**:నారా లోకేష్ బాబు 43వ జన్మదిన సందర్భంగా 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో అగనంపూడి పెదమడక సంపత్ వినాయక ఆలయంలో ప్రత్యేకమైన పూజలు చేసి కేక్ కటింగ్ చేయడం జరిగినది .ఈ సందర్భంగా నిరుపేదలకు, అధ్యక్షుడు మరియు కమిటీ సహకారంతో నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. తదనంతరం అగనంపూడి వద్ద ఏర్పాటుచేసిన యువగళం పాదయాత్ర ముగింపు పైలాన్ ఆవిష్కరణను సందర్శించి కార్యకర్తలందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందోత్సవాలు చేయడం జరిగింది.వార్డ్ అధ్యక్షులు దశేంద్ర మాట్లాడుతూ నారా లోకేష్ బాబు 226 రోజులు 3132 కిలోమీటర్లు క్లిష్టమైన పరిస్థితిలో యువగళం పాదయాత్ర చేసి ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని గాజువాక నియోజకవర్గం అగనంపూడి ప్రాంతంలో పైలాన్ ఆవిష్కరించి పాదయాత్ర ముగించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రత్యేకమైన కృషి చేశారు.తాత ఎన్టీఆర్ సిద్ధాంతాలను తండ్రి చంద్రబాబు నాయుడు ఆశయాలను ప్రజల్లో తీసుకెళ్తూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కార్యకర్తల సంక్షేమానికి నిధులను సమకూరుస్తూ, తెలుగుదేశం పార్టీ యొక్క వారసత్వాన్ని అందుపుచ్చుకున్న సమర్థవంతమైన నాయకుడు లోకేష్ బాబు ని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కరణం సత్యారావు , ఇల్లపు ప్రసాద్ , విందుల రాజు, డొక్కా రమేష్ ,కడవల రమణ, గొల్లవిల్లి నూకరాజు, కత్తి తిలక్, ముచ్చురాజు,చందు రమేష్, ఉరుకూటి అప్పలరాజు, గొడ్డి గురుమూర్తి, సిమ్మిటి అర్జున్ , దానబాల అర్జున్,ఇల్లపు ఈశ్వరరావు, కర్రి అప్పలరాజు, ఎలమంచిలి రమణ, కరణం అప్పారావు,మహిళా అధ్యక్షురాలు గీత అన్నపూర్ణ, రావాడ శిరీష,గంతకోరు సత్యవతి, ఈగల లోకేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రేరణతో గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

చింతపల్లి సీఐ వినోద్ బాబు.



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 23 :** అల్లూరి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో అమలుచేస్తున్న ప్రేరణ కార్యక్రమాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సిఐ వినోద్ బాబు అన్నారు. ఈనెల 30న, చింతపల్లిలో ప్రేరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే విద్యావంతులైన గిరిజన నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు చేపట్టి, ఇన్నోవ సోర్స్ ప్రయివేట్ లిమిటెడ్ సహకారంతో టాటాఎలక్ట్రానిక్స్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కనిపించడం జరుగుతుందన్నారు. 18 నుంచి 25 ఏళ్ల వయసు కలిగిన గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు పది, డిప్లమో, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిగ్రీ తదితర విద్యార్హత కలిగిన వారు నేరుగా చింతపల్లి, అన్నవరం, జీకే వీధి, సీలేరు పోలీస్ స్టేషన్ లకు తరలి వచ్చి విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలన్నారు. పోలీస్ స్టేషన్లలో ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన యువతి యువకులు ఈ నెల 30న ప్రేరణ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సదుపాయంతో శిక్షణ అనంతరం ఉద్యోగా కావకాశాలు కల్పిస్తామన్నారు. విశాఖపట్నం, నర్సాపూర్, కోలార్, మైసూర్, బెంగళూరు వంటి ప్రాంతాల్లోని పేరొందిన కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఉద్యోగంలో చేరిన యువతి యువకులకు నెలకు రూ 18,950 వేతనం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ గిరిజన యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వామగెడ్డ గ్రామానికి కే జి హెచ్ వైద్య నిపుణుల బృందం రాక

ముగ్గురు నవజాతి శిశువులు మరణాలపై సందర్శన



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 23:**-కేజీ హెచ్ వైద్య నిపుణుల బృందం శిశు మరణాలు సంభవించిన వాముగెడ్డ గ్రామాన్ని సందర్శించారు. తొలుత గ్రామ పరిసరాలను పరిశీలించి గ్రామ పెద్దలతో చర్చించారు. శిశువులు మరణించిన కుటుంబ సభ్యుల్లో తల్లి, తండ్రితో వైద్యనిపుణులు మాట్లాడారు. మరణానికి ముందు నాలుగైదు రోజుల్లో శిశువుల్లో కనిపించిన వ్యాధి లక్షణాలును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కేజీహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్(పిడియాట్రిక్స్) తాతం నాయుడు విలేకరులతో మాట్లాడుతూ పోత్తూరు రాజుబాబు, కృష్ణకుమారికి చెందిన మూడు నెలల శి శువు తలలో నీరుచేయడం వల్ల మరణించినట్టు ప్రాథమికంగా గుర్తించామన్నారు. లోచల రాజేశ్, హేమలతల శిశువు ఊపిరితిత్తుల నిమోనియ, సాగిన రాజుబాబు, చెల్లయమ్మల శిశువు ఊపిరితిత్తుల్లో పాలు చేరడం వల్లఅవస్థతకుగురయ్యారన్నారు. ముగ్గురు శిశువులకు చికిత్స అందించినప్పటికి ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందారన్నారు. ముగ్గురు శిశువుల్లోనూ వేర్వేరుగా వ్యాధి లక్షణాలుఉన్నాయన్నారు. శిశు వుల్లో ఇన్ఫెక్షన్ చేరడానికి గల కారణాలను అధ్యయనం చేస్తున్నామన్నారు. శిశు మరణాలపైలోతుగాఅధ్యయనం చేసి విచారణ నివేదికను రాష్ట్రవైద్యఆరోగ్యం,కుటుంబసంక్షేమశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శికి అందజేస్తామన్నారు. శిశువులు మరణించిన తల్లుల ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, పారామెడికల్ ఉద్యోగుల పర్యవేక్షణ ఉండాలని, తరచూ ఆరోగ్య తనిఖీలు నిర్వ హించాలని ఆదేశించామన్నారు. గ్రామంలో ముగ్గురు గర్భిణులు ఉన్నారని, ఈగర్భిణులకు విశాఖపట్నం తరలించి స్కానింగ్ చేయించాలని స్థానిక ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిని ఆదేశించా మన్నారు. ఈకార్యక్రమంలో కేజీహెచ్ అసిస్టెంట్ (ప్రొఫెసర్ కమ్యూనిటీ హెల్త్) డాక్టర్ వి. వందన, పోస్టు (గ్రాడ్యు యేట్ కమ్యూనిటీ హెల్త్) ఎన్ రాహుల్, పాడేరు డీసీహెచ్ఎస్ డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ జి ప్రభావతి, జర్రెల పీహెచ్ వైద్యాధికారి మణిస్, ఎంపీహెచ్ఈవో కె. రామకృష్ణ పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు

- బౌడార రహదారిపై రోడ్డు ప్రమాదాలను నియం త్రించేందుకు చర్యలు
- విజయనగరం రూరల్ సి.ఐ బి.లక్ష్మణరావు జనవరి 23 న తెలిపారు.



**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనరేటర్ 23** :జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టామ న్నారు.బౌదర రహదారిపై ప్రమాదాలకు రోడ్డుకు ఇరువై పుల మొక్కలు పెరుగుదల ప్రధాన కార ణంగా మారుతున్నాయన్నారు. వీటిని తొలగిం చేందుకు గంట్యాడ మండలం రామవరం ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుండి కామాక్షి నగర్ వరకు రహదా రికి ఇరువైపుల గల మొక్కలను, తుప్పలను తొలగించి, వాహనదారులకు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. గం ట్యాడ ఎస్సై సాయి కృష్ణ, విజయనగరం రూర ల్ సి.ఐ బి.లక్ష్మణరావు మరియు సిబ్బంది స్వ యంగా మొక్కల తొలగింపు ప్రక్రియను పర్యవే క్షించారు.

# కానిస్టేబుల్స్ పి.ఈ.టి.ల పరీక్షల్లో సేవలు అభినందనీయం

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, జనవరి 23** :పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించిన స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాల ప్రక్రి యలో పాల్గొన్న పి.ఈ.టి.ల సేవలను జిల్లాఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాల యంలో కొనియాడి, అభినందించి, వారికి జ్ఞాపికలను జనవరి 23న ప్రధానం చేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - స్టై పెండరీ కానిస్టేబుల్స్ నియామకాల ప్రక్రియలో భాగంగా డిసెంబరు 30 నుండి జనవరి 22 వర కు పోలీసు పరేడ్ గ్రౌండులో ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు పి.ఎం. టి./పి.ఈ.టి. పరీక్షలను నిర్వహించారు. పోలీసు పరేడ్ గ్రౌండులో చేపట్టిన పి.ఈ.టి. పరీక్షల నిర్వహణలో జిల్లాలో వివిధ జిల్లా పరిషత్ పాఠశాలల్లో పి.ఈ.టి.లుగా పని చేస్తున్న వారి సేవలను వినియోగించుకున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. అభ్యర్థులకు నిర్వహించిన 1600 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, 100మీటర్ల పరు గు నిర్వహణలో (1) కస్పా హై స్కూలులో పి. ఈ.టి.గా పని చేస్తున్న కే. గోపాల్ (2) గంట్యాడ జెడ్.పి.హెచ్. స్కూలులో పి.ఈ.టీ.గా పనిచేస్తు న్న పి.వి.ఎస్.ఎన్.రాజు (3) చింతలపేట జెడ్. పి.టి. హెచ్. స్కూలులో పి.ఈ.టి.గా పని చేస్తు న్న కే.లక్ష్మణ (4) గాజులరేగ జెడ్.పి.హెచ్.స్కూ లులో పి.ఈ.టి.గా పని చేస్తున్న జి. రవికుమార్ (5) పసుపాం జెడ్.పి. హెచ్.స్కూలులో పి.ఈ. టీ.గా పని చేస్తున్న పి. లీలా కృష్ణ (6) వి.టి. అగ్రహారం జెడ్.పి. హెచ్.స్కూలు లో పి.ఈ.టి.గా పని చేస్తున్న డి.ప్రవీణ్ కుమార్ ల సేవలను వినియోగించుకున్నామన్నారు. పోలీసు కానిస్టే బుళ్ళ ఎంపిక ప్రక్రియలో 16 రోజులపాటు ప్రతీ రోజూ వేకువజాము నుండి పి.ఈ.టి. సేవలందిం చారని, వారి సేవలను కొనియాడి, అభినందించి, జ్ఞాపికలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, విజయనగరం రూర ల్ సి.ఐ. బి. లక్ష్మణరావు పాల్గొన్నారు.



# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి: తులసి రెడ్డి



**కడప , పెన్ పవర్ జనవరి 23 :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య సమర యోధుడు,దేశ భక్తి పరాయణుడు,సాహస వీరుడు అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు గురువారం వేంపల్లి లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతినీ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమర యోధుల లో నేతాజీ అగ్రగణ్యుడన్నారు. భారత మాత దాస్య శృంఖలాలు చేధించేందుకు విదేశాలలో అజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని ఏర్పాటు చేసిన పోరాట యోధుడు అన్నారు మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి - నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని చెప్పిన దేశ భక్తి పరాణయుడు .తన జీవితమంతా సాహసమే ఊపిరిగా జీవించిన సాహస వీరుడు . జైహింద్ నినాదం సృష్టికర్త . భారత జాతీయ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేశారు . నాడు నేతాజీ స్వరాజ్యం కోసం పోరాడాడు. నేడు మనం సురాజ్యం కోసం పోరాడాలి, నేతాజీ జీవితం అందరికీ ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు రామకృష్ణ, చెన్నకేశవ, ఉత్తన్న, అమర్నాథ్ రెడ్డి, రవి, వేమా నాగరాజ, బద్రీనాథ్, చిన్నకొట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు ఎమ్మెల్యేని సన్మానించిన వైసిపి నాయకులు





**బద్వేలు, పెన్ పవర్ జనవరి 23:** వై.యస్.ఆర్.సి.పి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు కడప జిల్లా వైయస్సార్ సిపి ఆర్గనైజర్ సెక్రటరీ గా గోపవరం మండలం రాచాయపేట గ్రామానికి చెందిన హరికృష్ణ రెడ్డి నియమింప బడ్డ సందర్బంగా బద్వేల్ నియోజక వర్గ శాసన సభ్యురాలు డాక్టర్ దాసరి సుధ మేడం ని గురువారం రాచాయపేట లో మర్యాదపూర్వకంగా దుశ్శాలవుతో సన్మానించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరిగి జగనన్నను ముఖ్యమంత్రి చేసేవరకు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలకు అండగా ఉంటూ ఒక సైనికుడులాగా పని చేయాలని పిలుపునిచ్చారు.నాయకులు నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు మీద పోరాడాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,జె.సి.యస్ కన్వీనర్ పుల్లయ్య,సీనియర్ నాయకులు శ్రీరాములు,కేశవ రెడ్డి,వెంకట సుబ్బారెడ్డి,ఉప సర్పంచ్ రవి ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## నేతాజీ కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే




**కావలి, పెన్ పవర్ జనవరి 23:**నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు కావలి టిడిపి కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హింసావాదంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడన్నారు. ఇందుకోసం ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించారని అన్నారు. దేశంలో ఎనలేని చైతన్యం తీసుకువచ్చిన నేత నేతాజీ అని తెలిపారు. నిబద్ధత కలిగిన నిస్వార్ధ, స్ఫూర్తిదాయకమైన నాయకుడు నేతాజీ అని తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ని ఆదర్శంగా తీసుకోవాలని, మనం నమ్మిన దానికోసం అందరికి ఉపయోగాపడే దానికోసం మనస్ఫూర్తిగా మన శాయశక్తుల ప్రయత్నించాలని, వెనకడుకు వెయ్యరాదని అన్నారు.

# అంబరాన్ని అంటిన నారా లోకేష్ జన్మదిన వేడుకలు







**ఎన్.ఏ.డి పెన్ పవర్ జనవరి 23** :తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ విప్ గణబాబుమరియు టీడీపీ యువనేత మౌర్య సింహ ఆధ్వర్యంలో
సుకన్య హాల్ ప్రాంగణం గోపాలపట్నం నందు
కబడి పోటీలు మరియు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం లోకేష్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కబడి పోటీలో విశాఖ జిల్లా ,అనకాపల్లి జిల్లా నుండి పురుషులు, మహిళ క్రీడాకారులు పాల్గు న్నారు,కబడి పోటీలు ఆద్యంతం ఆహ్లాదకరంగా జరిగాయి ఈ కబడి పోటీలోగెలుపొందిన క్రీడా కారులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖ పార్లమెంట్ సభ్యులు భారత్చేతులు మిదిగా బహుమతి ప్రదానం చేశారు,అనంతరం నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరిగాయి అతిరథమ హారధులు ,టీడీపీ ముఖ్య నాయకులు సమక్షం లోబర్త్ డే కేక్ కట్ చేసినారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు టీడీపీ సభ్యత్వం లో అత్యధికంగా సభ్యత్వాలు చేసి బూత్ ఇం చార్జ , వార్డ్ నాయకులకు శాలువా కప్పి సత్క రించి ,జ్ఞాపకాలు ఇచ్చారు ,ఈ కార్యక్రమం ను
ఇంత అద్భుతంగా నిర్వహించిన నాయకుల కు క్రీడ రంగ సబ్యులకు గణబాబు కృతజ్ఞతలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు గండి బాబ్జి,టీడీపీ వార్డ్ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్ , బొమ్మిడీ రమణ, శరగడం రాజశేఖర్,గల్లా చిన్న ,జీ.వి.ఎం.సీ,పోలీస్ శాఖ అధికారులు,టీడీపీ, బీ.జే.పీ,జనసేన జిల్లా నా యకులు , వార్డ్ నాయకులు మహిళ నాయకు లు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి

**నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవస్య విద్యాలయ చైర్మన్ ఎస్వీ శివారెడ్డి ,సెక్రటరీ సువర్ణ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో.. సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి హ్యూమన్ రైట్స్**

**కడప, పెన్ పవర్ జనవరి 23**:జనవరి 23న మనం నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని, కడప నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయంలో పరాక్రమ్ దివస్ గా ఘనంగా జరుపుకున్నారు. సువర్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన అద్భుతమైన నాయకత్వం, దేశభక్తి, మరియు త్యాగాలు భారత స్వాతంత్ర్య పోరాటానికి చిరస్థాయిగా నిలిచాయి. ఆయన చూపిన దిశలు, భారతదేశ భవిష్యత్తును నిర్మించడంలో కీలక పాత్ర పోషించాయని సువర్ణ తెలియజేశారు. ముక్తి హ్యూమన్ రైట్స్ సమ్మి రెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర పోరాటంలో అనేక సంఘటనలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. అందులో భాగంగా వాటిని విద్యార్థులకు వివరి స్తూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆదర్శంగా తీసుకుని మన చైర్మన్ శివారెడ్డి మన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయ స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి అనాధ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పుతూ వారిని నిరంతరముగా క్రమ పద్ధతిలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ అనేక ఒడిదుడుకులు ఎదురైనా, నిరంతరము కంటి రెప్పలా చూసుకునే నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర, సిబ్బందికి ధన్యవాదములు తెలుపుకుంటూ ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలుస్తుందని విద్యార్థులు మంచి స్థాయిని చేరుకుంటారని, ఉన్నత స్థాయి విద్యార్థుల గురించి ఆయన తెలియజేస్తూ ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించి, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయాన్ని కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత ప్రతి విద్యార్థి మీద ఉంటుంది. కావున మీరు ఎంత స్థాయికి ఎదిగినా మన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విద్యాలయాన్ని మహోన్నతమైన స్థానానికి తీసుకుపోగలరని, విద్యార్థులు నిరంతరము అభ్యసనం పై నిలువాలన్నారు. మంచి ఉపాధ్యాయులు చెబుతారు ,వివరిస్తారు, ఉన్నతమైన ఉపాధ్యాయులు నిరూపిస్తారు. మరి ఆ కోవకు చెందిన శివారెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశ్య విద్యాలయాన్ని శ్రేష్టమైన చైర్మన్ కాబట్టి మిగతా అన్ని స్వచ్ఛంద సేవా సంస్థలకు స్ఫూర్తినిస్తాడు, అంటూ హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్మన్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి కొనియాడారు. ఈ ఆవశ్య విద్యాలయ చైర్మన్ ఎస్ వి శివారెడ్డి, నిరంతర పర్యవేక్షకులు రమేష్, సెక్రటరీ సువర్ణ , హెల్త్ టేకర్, మంచి అనుబంధం గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విద్యా వ్యవస్థలో చదువుతున్న విద్యార్థులకు వ్యవస్థ యాజమాన్యమునకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను,

# అన్నమయ్య మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఎన్డీఏ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించిన ముక్కా విశాల్ రెడ్డి , ముక్కా సాయి వికాస్ రెడ్డి

**అన్నమయ్య /రైల్వే కోడూరు, పెన్ పవర్ జనవరి 23:** నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కోడూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు బాలింతలకు, బాలింత తల్లులకు, రోగులకు పండ్లను పంపిణీ చేసి, హాస్పిటల్ ఆవరణలో మొక్కలను నాటిన ముక్కా విశాల్ రెడ్డి ,ముక్కా సాయి వికాస్ రెడ్డి
యువగళం సారథి.. నవశకానికి వారధి కార్యకర్తల సంక్షేమ పెన్నిధి.. రాష్ట్ర భవితకు అసలైన ఆశాజ్యోతి
ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ నారా లోకేష్ జన్మదిన వేడుకలు రైల్వే కోడూరు మండలం రాఘవ రాజుపురం తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు ఎన్డీఏ కూటమి నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించిన జకడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి తనయులు ముక్కా విశాల్ రెడ్డి ముక్కా సాయి వికాస్ రెడ్డి యువనేత ముక్కా విశాల్ రెడ్డి ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ ... విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా విద్యా శాఖ పథకాలకు ఆయా రంగాల్లో విశేష సేవలు అందించిన మహనీయుల పేర్లు పెట్టిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్... రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు, అనంతరం టిడిపి కార్యాలయం నందు కేక్ కట్, చేయడం, ధర్మ హాస్పిటల్ రోగులకు పండ్లు పంపిణీ, మొక్కలు నాటడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కోడూరు నియోజకవర్గం టిడిపి యువ నాయకులు ముక్కా విశాల్ రెడ్డి, ముక్కాసాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ గారు, ఆంధ్రప్రదేశ్ ఖాది మరియు గ్రామీణ పరిశ్రమలు అభివృద్ధి చైర్మన్ కేకే చౌదరి , తెలుగుదేశం సంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ , మరియు ఎన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టీడీపీ గూటికి మోహన్ బాబు

**తిరుపతి, జనవరి 23, పెన్ పవర్:** చిత్తూరు జిల్లా రాజకీయాల్లో ఇప్పుడు మోహన్‌బాబు విద్యాసంస్థల ముందు వెలిసిన ఫ్లెక్సీలు హాట్ టాపిక్‌గా మారాయి. ఎంబీయూ ముందు తాజాగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫ్లెక్సీలు సినిమా సెట్టింగులని తలపిస్తున్నాయి. గతంలో అక్కడ అభిమానులు ఏర్పాటు చేసిన బాలకృష్ణ ఫ్లెక్సీలను ఎంబీయూ సిబ్బంది తొలగించారు. ఇప్పుడు పాతమిత్రుడితో మోహన్‌బాబు దిగిన ఫొటోలతో పెద్దపెద్ద ఫ్లెక్సీలు అక్కడ ప్రత్యక్షమవ్వడం చర్చనీయాంశంగా మారిందిమంచు మోహన్ బాబు కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఇప్పటికే తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్శిటీలో జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తిగా ఉన్న ఆయన తనయుడు మంచు మనోజ్.. హైదరాబాద్ లోని ఇంటికి వెళ్లిన సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత తాజాగా సంక్రాంతి సందర్భంగా మోహన్ బాబు తల్లి తండ్రుల సమాధుల్ని దర్శించుకునే పేరుతో మనోజ్ మరో రచ్చకు తెరదీశారు. దానికి సంబంధించి ఇరువర్గాలపై హైదరాబాద్, చంద్రగిరిల్లో కేసులు మోదు అయ్యాయి. మొత్తానికి మంచు ఫ్యామిలీ విభేదాలు డెయిలీ సీరియల్‌లా కొనసాగుతూనే ఉన్నాయఆ విభేదాలను పక్కన పెడితే సంక్రాంతి వేళ తన ఎంబీ యూనివర్సిటీ వద్ద మోహన్ బాబు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు పోస్టర్లు జిల్లాలో హాట్ టాపిక్ గా మారాయి. వర్సిటీ ఆవరణలో చంద్రబాబుతో కలిసి ఉన్న డిజిటల్ బోర్డులను ,ఫ్లెక్సీలను మోహన్ బాబు ప్రత్యేకంగా ఏర్పాటు చేయించడం, దానికి తోడు కుమారుడు విష్ణు సైతం నారా లోకేష్ తో ఉన్న ఫోటోలతో ఫ్లెక్సీలు వేయించడం పొలిటికల్‌గా హీట్ రేపుతోంది. అసలు కొన్నాళ్ళుగా మోహన్ బాబు.. పొలిటికల్‌గా ఏ రూట్ వెళ్ళాలో తెలియక మౌనంగా ఉన్నారనే చర్చ జోరుగా సాగుతున్న సమయంలో ఈ ఫ్లెక్సీలతో ఆయన అందరి అటెన్షన్ తనవైపు తిప్పుకున్నారుఒకప్పుడు టీడీపీలో యాక్టివ్ గా ఉన్న మంచు భక్తవత్సలం నాయుడు 1995 నుంచి 2001 వరకు రాజ్యసభ సభ్యుడిగా కూడా పని చేశారు. 2019 ఎన్నికల సమయానికి వైసీపీకి జై కొట్టారు. చంద్రబాబు నాయుడుపై తీవ్ర విమర్శలు చేశారు. దానికి తోడు మోహన్‌బాబు, మంచు విష్ణులు తన విద్యా సంస్థలలో ఉన్న విద్యార్థుల ఓట్లను నమోదు చేయించి మరీ వైసిపి ఓట్లు వేయించారు. చంద్రగిరి టీడీపీ అభ్యర్థి నామినేషన్ రోజు రహదారిని దిగ్బంధం చేసి మరీ నామినేషన్ కార్యక్రమం పెయిల్యూర్ చేయించడానికి ప్రయత్నము చేసాడనే విమర్శలున్నాయి. చంద్రబాబును ఓడించడమే లక్ష్యంగా వైసీపీకి సపోర్ట్ చేశారు.స్వయంగా జగన్ సొంత బాబాయ్ కుతురు విరానికారెడ్డిని ప్రేమ వివాహం చేసుకున్న మంచు విష్ణు, తండ్రితో కలిసి వైసీపీ కోసం బానే కష్టపడ్డారు కానీ 2019 ఎన్నికల తరువాత.. ఎక్కడ లెక్కలు తేడా వచ్చాయో కాని వైసీపీతో టచ్ మీ నాట్ అన్నట్లుగానే వ్యవహరిస్తూ వస్తున్నారు. అప్పట్లో సినిమా ఇండస్ట్రీ సమస్యల విషయంలోనూ ప్రభుత్వంతో ఆయన చర్చలు జరిపింది



లేదు. అయితే మా అసోసియేషన్ ఎన్నికల్లో వైసీపీ మద్దతుతోనే మంచు విష్ణు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారన్నది ప్రత్యర్థి వర్గం ఆరోపణ..వైసీపీ అధికారంలోకి రాగానే.. మోహన్ బాబుకు టీటీడీ ఛైర్మన్ లేదా రాజ్యసభ ఇస్తారనే ప్రచారం సాగింది. ఆ తరువాత ఫిలిం డెవలప్ మెంట్ బోర్డు ఛైర్మన్ పదవి ఇస్తారనే వాదన వినిపించింది. అయితే ఎటువంటి పదవులూ దక్క లేదు. టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు తన విద్యాసంస్థకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలు చెల్లించలేదని మోహన్‌బాబు ధర్నాలు చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఫీజు రియంబెర్స్ మెంట్ పాత బకాయిలు పూర్తి స్థాయిలో విడుదల కాకపోయినా నోరు పెదపలేకపోయారు. అలా ఏ విధంగానూ అల్లుడు వరుసయ్యే జగన్ న్యాయం చేయకపోవడంతో గత ఎన్నికలలో ముందు నుండే వైసీపీ పార్టీ కార్యకలాపాలకు దూరమయ్యారు. సరిగ్గా చెప్పాలంటే వైసీపీతో ఆయన తెగతెంపులు చేసుకున్నారనే టాక్ నడుస్తూ వచ్చిందిప్రస్తుతం మోహన్ బాబు తన కుమారుడు మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ మూవీ కన్నప్ప నిర్మాణ పనులు చూసుకుంటున్నారు. మరోవైపు కుటుంబ విభేదాలు తారాస్థాయికి చేరి.. రెండు రాష్ట్రాలలో నమోదవుతున్న కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎన్నికల ముందు తన పేరు ఎవరు వాడుకోవద్దు అంటూ మోహన్ బాబు లేఖ విడుదల చేశారు. ఏదో తాను పిలుపు ఇస్తే బోల్డు ఓట్లు పడిపోతాయన్నట్లు ఆయన అలా లెటర్ రాయడం పలు విమర్శలకు దారి తీసింది.అయితే ఎన్నికల తర్వాత ఇప్పుడు ఉన్నట్టుండి సంక్రాంతి సందర్భంగా చంద్రబాబు, లోకేష్‌లతో కలిసి దిగిన ఫోటోలతో ఫ్లెక్సీలను, డిజిటల్ బోర్డులను తండ్రి కొడుకులు ఏర్పాటు చేయడం పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇక మరో కుమారుడు మంచు మనోజ్ అయితే నేరుగా నారావారిపల్లి కెళ్ళి చంద్రబాబు ఇంట్లో నారా లోకేష్‌ని కుటుంబ సమేతంగా కలిసి వచ్చారు. అయితే 2014 నుంచే మంచు మనోజ్ టీడీపీ నేతలతోను, నారా లోకేష్, జనసేన పార్టీతోను మంచి సంబంధాలనే కలిగి ఉన్నారు.గత ఎన్నికల సమయంలోనూ మోహన్ బాబు విష్ణు ఏ పార్టీకి మద్దతు ఇవ్వకుండా మౌనంగానే ఉండిపోయారు. ఆళ్లగడ్డ టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ చెల్లెలు మౌనికారెడ్డిని వివాహమాడిన మంచు మనోజ్ మాత్రం కూటమికి బహిరంగంగానే మద్దతు పలికారు. మంచు ఫ్యామిలీలో ఎవరి లెక్కలు ఎలా ఉన్నా.. ఇప్పటికే రకరకాల సమస్యలతో సతమతమవుతున్న మోహన్ బాబు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సరికొత్తగా రిలీజ్ చేసిన పొలిటికల్ పోస్టర్లు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయిఇటు కాలేజీ కార్యకలాపాలతో పాటు కన్నప్ప లాంటి భారీ బడ్జెట్ సినిమా రిలీజ్ కి సిద్ధమవుతున్న సమయంలో ప్రభుత్వం నుండి ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకూడదనే ఉద్దేశంతోనే తన పాత మిత్రుడు సీఎం చంద్రబాబు నాయుడ్ని ఆలింగనం చేసుకోవడానికి మోహన్‌బాబు పోస్టర్లు రిలీజ్ చేశారన్న టాక్ జోరుగా సాగుతోంది ? దాంతో వైసీపీతో ఇక తనకు సంబంధం లేదని ఆయన డైరెక్ట్‌గానే మెసేజ్ ఇచ్చారని అంటున్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లా పొలిటీషియన్లు ? నేరుగా టీడీపీలోకి చేరలేకపోయినా, ఫోటోలు, ఫ్లెక్సీల ద్వారా తాను టిడిపికి దగ్గరయ్యాను అనే సందేశాన్ని ఇవ్వడమే ఆయన ఉద్దేశమని చెప్తున్నారు మోహన్‌బాబు సన్నిహితులు.అయితే ఈ పోస్టర్లపై టీడీపీ నేతలు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. ఆయన పరిస్థితి బాగాలేదు కాబట్టే మళ్లీ చంద్రబాబుతో ఉన్న ఫోటోలను పెట్టుకున్నారని.. అయితే గతంలో ఆయన గతంలో చంద్రబాబు విషయంలో ఎలా వ్యవహరించారో, ఎంత పరుషంగా మాట్లాడారో మర్చిపోకూడదని సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లు పోస్టులు పెడుతున్నారు. మరి చూడాలి పాత మిత్రుడి ఫ్లెక్సీల ఆహ్వానాన్ని టీడీపీ అధినేత ఎలా స్వీకరిస్తారో?

# ఆ బిజెపి ఎమ్మెల్యేకు ఏమైంది.. ఢిల్లీ పెద్దల ఆరా

**విశాఖపట్టణం, జనవరి 23, పెన్ పవర్:** ఏపీలో బిజెపి బలంగా ఉన్న ప్రాంతం విశాఖ. అక్కడ ఉత్తరాది రాష్ట్రాల వారు ఎక్కువగా ఉంటారు. కేంద్ర సంస్థలు అక్కడ ఎక్కువగా ఉండడంతో ఉత్తరాది వారు వచ్చి పని చేస్తుంటారు. అదే సమయంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉత్తరాంధ్రను అన్ని విధాల అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఉంది. మొన్నటికి మొన్న ప్రధాని మోదీ వచ్చి రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఇంత చేస్తున్నా దానిని ప్రచారం చేయడంలో బిజెపి నేతలు విఫలమవుతున్నారన్న విమర్శ ఉంది. అయితే ప్రచారం చేయడం లేదు సరి కదా.. అడ్డగోలుగా మాట్లాడి అడ్డంగా బుక్ అవుతున్నారు బిజెపి నేతలు. అసలే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్యాకేజీ విషయంలో విశాఖ స్టీల్ కార్మికులు పెద్దగా సంతృప్తి గా లేరు. ఈ సమయంలో ఎంతో జాగ్రత్తగా మాట్లాడాలి. కానీ విశాఖకు చెందిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కార్మికులను ఉద్దేశించి మీకు దురాశ ఎక్కువ? కేంద్రం మంజూరు చేసిన ప్యాకేజీ నచ్చకుంటే ఉద్యోగాలకు రాజీనామా చేసి వెళ్లిపోండి అంటూ కామెంట్స్ చేయడంతో.. కార్మికులు మరింత ఆగ్రహానికి గురయ్యారు. అక్కడే ఉన్న కూటమి నేతలు సైతం ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు.ఇప్పుడు విష్ణుకుమార్ రాజు కామెంట్స్ విపక్షాలకు అస్త్రంగా మారాయి. ముఖ్యంగా వైసిపి నేరుగా విమర్శలు ఎక్కిపెడుతోంది. విష్ణు కుమార్ రాజు వ్యవహార శైలి వైసిపి పై అభ్యంతరకరంగా ఉంటుంది. ఈయనకు తెలుగుదేశం భావజాలం ఎక్కువ. గతంలో టిడిపి తో బిజెపి విభేదించిన సమయంలో సైతం.. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా మాట్లాడేవారు. అయితే పొత్తు కుదరడంతో.. చంద్రబాబుతో ఉన్న సాన్నిహిత్యంతో విశాఖ ఉత్తర నియోజకవర్గ టికెట్ ను పొందగలిగారు. ఎమ్మెల్యే కావడంతో చంద్రబాబు తప్పకుండా తనకు మంత్రి పదవి ఇస్తారని భావించారు. ఇవ్వక పోయేసరికి కాస్త మనస్థాపానికి గురయ్యారు. అయితే ఇప్పుడు ఎక్కడపడితే అక్కడ అడ్డగోలుగా మాట్లాడుతూ పార్టీకి ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారు. విశాఖ ఘటనకు సంబంధించి స్టీల్ కార్మికులపై ఆయన చేసిన కామెంట్స్ ఢిల్లీ వరకు చేరినట్లు సమాచారం.మరోవైపు బిజెపి ఏపీ అధ్యక్ష స్థానాన్ని ఆశిస్తున్నారు విష్ణు కుమార్ రాజు. ఈ సమయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలి. కానీ ఆయన చాలా విషయాల్లో బ్లాస్ట్ అవుతున్నారు. వైసిపి పై విమర్శల వరకు ఓకే. కానీ ఇప్పుడు వ్యవస్థల విషయంలో మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తలు అవసరం. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు బిజెపి వైఖరి పై ఆగ్రహంగా ఉన్నారు. విశాఖలో రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు సరికొత్త ప్రాజెక్టులు, ఆపై విశాఖ స్టీల్ కు కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. దానిని సానుకూలంగా తీసుకొని ప్రజల మధ్యకు వెళ్లాలి తప్ప.. ఇలా ఓపెన్ కామెంట్స్ చేయడం, సవాల్ చేయడం విష్ణుకుమార్ రాజుకు తగదు. దీనిపై హై కమాండ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని ఆరా తీసినట్లు తెలుస్తోంది.విష్ణు కుమార్ రాజు ప్రస్తుతం బిజెపి శాసనసభ పక్ష నేతగా ఉన్నారు. వాస్తవానికి బిజెపిలో అత్యంత సీనియర్ కూడా ఆయన. 2014లో పొత్తులో భాగంగా విశాఖ నుంచి గెలిచారు విష్ణు కుమార్ రాజు. శాసనసభలో చంద్రబాబు పట్ల అత్యంత విధేయతగా ఉండేవారు. టిడిపికి అనుకూలమైన ప్రకటనలు చేసేవారు. 2019లో టిడిపిని బిజెపి విభేదించినా.. విష్ణు కుమార్ రాజు మాత్రం టిడిపి పై ఎటువంటి విమర్శలు చేసేవారు కాదు. పైగా అదేపనిగా వైసీపీని టార్గెట్ చేసేవారు. జగన్ పై వ్యక్తిగత విమర్శలు చేసేవారు. అయితే ఏది ఎలాగున్నా విష్ణు కుమార్ రాజు ఆశించినట్టుగా టిడిపి బిజెపి మధ్య పొత్తు కుదిరింది. రాజుగారు ఆశించినట్టే చంద్రబాబు సీఎం అయ్యారు. అయితే తన మంత్రి కోరిక మాత్రం తీరలేదు. పోనీ ఏపీ బీజేపీ చీఫ్ అవుతాం అనుకుంటున్న తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండడం ఆయనకే మైనస్.

# అమరావతి నిర్మాణం పై కూటమి ఫోకస్

**విజయవాడ, జనవరి 23, పెన్ పవర్:** అమరావతి రాజధాని నిర్మాణం పై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. కేంద్ర ప్రభుత్వం సైతం ప్రత్యేకంగా దృష్టి సారించింది. నిధుల విడుదలకు ముందుకు వచ్చింది. బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు తోపాటు ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా ఈ నిధులు అందించేందుకు నిర్ణయించింది. తొలి విడతగా మూడు వేల కోట్లు విడుదలకు ప్రపంచ బ్యాంకు అంగీకరిస్తూ లేఖ రాసింది. మరి కొద్ది రోజుల్లో పనుల ప్రారంభానికి అన్ని రకాల కసరత్తు చేస్తోంది కూటమి ప్రభుత్వం. సరిగ్గా ఇటువంటి సమయంలోనే హడ్కో ఇవాళ అమరావతి రాజధాని నిర్మాణానికి రుణం మంజూరు విషయమై కీలక నిర్ణయం తీసుకుంది. హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ( హడ్కో) ఈరోజు ముంబైలో సమావేశం అయింది. సంబంధిత బోర్డు సమావేశంలో అమరావతికి 11 వేల కోట్ల రూపాయల రుణం మంజూరు చేయాలని డిసైడ్ అయ్యింది. సంప్రదింపులు తర్వాత హడ్కో రుణం ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి నారాయణ ప్రకటించారు.

అమరావతి రాజధాని నిర్మాణం ఎక్కడ నిలిచిపోయిందో.. అక్కడి నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇంకోవైపు భారీగా నిధులు సమకూరుతున్నాయి. ప్రపంచ బ్యాంకుతో పాటు ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ కేంద్ర ప్రభుత్వ గ్యారంటీతో 15 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించాయి. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ప్రపంచ బ్యాంకు బృందం ప్రతినిధులు స్థానికంగా ఉన్న పరిస్థితులను అధ్యయనం చేశాయి. రుణం ఇచ్చేందుకు అంగీకారం తెలిపాయి. ప్రపంచ బ్యాంకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. మిగతా ఆర్థిక సంస్థలు సైతం సాయం ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి.గత అనుభవాల దృష్ట్యా.. వీలైనంత త్వరగా అమరావతి రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం రోడ్డు, రైల్వే ప్రాజెక్టులను మంజూరు చేసింది. అమరావతి తో అనుసంధానిస్తూ కీలక ప్రాజెక్టుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒకవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులతో



పాటు.. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను సైతం పూర్తి చేయాలని నిర్ణయించింది. ఏకకాలంలో పనులు పూర్తి చేయడం ద్వారా వీలైనంత త్వరగా అమరావతి రాజధాని ఏపీ ప్రజలకు అందుబాటులోకి రానుంది.ప్రైవేటు సంస్థలు సైతం అమరావతిలోప్రైవేటు సంస్థల ఏర్పాటు సైతం చురుగ్గా చేపట్టాలని ప్రభుత్వం సంకల్పంతో ఉంది. గతంలో చాలా సంస్థలు తమ కార్యకలాపాలను మొదలు పెట్టేందుకు సిద్ధపడ్డాయి. కానీ అప్పట్లో వైసీపీ సర్కార్ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేయడంతో వెనక్కి తగ్గాయి. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని నిర్మాణ పనులకు అడుగులు పడుతున్నాయి. దీంతో సదరు సంస్థలు సైతం తమకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధపడుతున్నాయి. మొత్తానికైతే అమరావతి రాజధానికి ఒక మహర్దశ వచ్చినట్టే.

**అమరావతి మినహా.. రిజిస్ట్రేషన్లు పెంపు**

ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది.ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించిన విషయం తెలిసిందే. గ్రోత్ సెంటర్ల ఆధారంగా 0-20 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై చర్చ జరుగుతుంది. జనవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయనే ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై రెవెన్యూ మంత్రి అనగాని స్పష్టత ఇస్తూ..ఫిబ్రవరి నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమలవుతాయని చెప్పారు. అమరావతి ప్రాంతంలో భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై మినహాయింపు ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సమాచారం. భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ బుక్ విలువ మధ్య ఎక్కువ తేడా ఉందని ప్రభుత్వం గుర్తించింది. రిజిస్ట్రేషన్ బుక్ విలువ పెంచి రిజిస్ట్రేషన్ రేట్లు నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని సమాచారం. వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్, ఇతర అవసరాల కోసం అభివృద్ధి చేసేందుకు నిబంధనలు సులభతరం చేయనున్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపుపై త్వరలో సీఎం చంద్రబాబు స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అధికారుల కసరత్తు పూర్తికాకపోతే ఛార్జీల పెంపు మరికొన్ని రోజులు ఆలస్యం అయ్యే ఛాన్స్ ఉంది. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో భూమి విలువ కంటే రిజిస్ట్రేషన్ విలువలో వ్యత్యాసాలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిని సరిచేయాలని నిర్ణయించింది. ఇందులో మార్పుల కారణంగా భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెరిగే చోట సగటున 0 శాతం నుంచి 20 శాతం వరకు పెంపుదల ఉంటుంది. పలు ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గే అవకాశం కూడా ఉంది.

# గెలిచినా హవా వాళ్లదేనా

**విజయవాడ, జనవరి 23, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో గత ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించింది. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ ను సాధించింది. 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ ఆరు స్థానాల్లోనే గెలిచింది. మిగిలిన అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలిచారు. తెలుగుదేశం పార్టీ గెలిచిన స్థానాలతో పాటు వైసీపీ, బీజేపీ ఓటమి పాలయిన శాసనసభ నియోజకవర్గాల్లో సహజంగా టీడీపీ ఇన్ ఛార్జులదే పై చేయి అయింది. ఎందుకంటే టీడీపీ యాభై వసంతాలు నిండిన పార్టీ. దానికి అన్ని నియోజకవర్గాల్లో బలమైన నేతలతో పాటు క్యాడర్ కూడా ఉంది. జనసేన ఆవిర్భవించి పదేళ్లయినా అది క్షేత్ర స్థాయిలో బలోపేతం కాలేదు.జనసేనకు సామాజికవర్గం, అభిమానులు మాత్రమే ఓటు బ్యాంకు. అంతే తప్ప అన్ని నియోజకవర్గాల్లో బలమైన నేతలు లేరు. దాదాపు వందకు పైగా నియోజకవర్గాల్లో జనసేన నేతలను వెతుక్కోవాల్సిన పరిస్థితి నేటికీ ఉంది. అయితే కూటమిగా మూడు పార్టీలు కలసి పోటీ చేయడం, జగన్ ను ఓడించడానికి అందరూ కలసి సమిష్టిగా ఒకరినొకరు సహకరించుకోవడంతో ఇంతటి అద్భుతమైన విజయం సాధించిందన్న అంశంలో ఎవరికీ వేరే ఆలోచన లేదు. అయితే ఆ నియోజకవర్గాల్లో క్యాడర్ మాత్రం ఇప్పుడు ఇబ్బందులు పడుతుంది. టీడీపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో మిత్రపక్షమైన జనసేన నేతలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు చాలా చోట్ల నుంచి వినిపిస్తున్నాయి. ంశ్రీబనీ ఖీవజీట - మూడో రోజు చంద్రబాబు దావోస్ లో పర్యటన టీడీపీ ఎమ్మెల్యేలు తప్పు కాకున్నా... అది టీడీపీ ఎమ్మెల్యేల తప్పు కాదు. ఎవరైనా తమ పార్టీ నేతలకు, తమ పార్టీకి చెందిన వారికే ఎందులోనైనా ప్రాధాన్యత ఇవ్వాలని చూస్తారు. ఇతర పార్టీల నేతలకు వారు మిత్రపక్షమైనా ప్రయోజనాలు చేకూరిస్తే భవిష్యత్ లో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. అందుకే టీడీపీ ఎమ్మెల్యేల వైఖరిని కూడా తప్పుపట్టడానికి లేదు. వాళ్లు తమ వారికే న్యాయం చేయాలనుకుంటారు. పదవుల్లోనైనా, కాంట్రాక్టు పనులనైనా వారికే అప్పగించేందుకు సిద్ధమవుతారు. ఇది జనసేన స్థానిక నేతలకు మింగుడు పడటం లేదు. తూర్పు గోదావరి జిల్లాలోనే ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయి. దీంతో జనసేన స్థానిక నాయకులు తమకు న్యాయం చేయడం లేదని అధినాయకత్వానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదుజాగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో తనకు ప్రాధాన్యత ఇవ్వలేదంటూ జనసేన నేత సంతోష్ ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన ఇందుకు ఉదాహరణ. ప్రస్తుతం విజయవాడలో చికిత్స పొందుతున్నారు. జనసేన ప్రాధాన్యత ను తగ్గిస్తున్నారంటూ ఎంఎల్ఏ ముందు ఆత్మహత్య యత్నం చేసిన జనసేన నాయకుడు సంతోష్పరిస్థితి విషమంగా ఉండటంతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి కొనసాగిస్తున్నారు. టిడిపి నాయకుల దురుసు వైఖరిని ప్రశ్నించిన పట్టించుకోకపోవడంతోనే ఆత్మహత్య యత్నానికి సంతోష్ పాల్పడ్డారని స్థానిక జనసేన నేతలు తెలిపారు. ఇలా అనేక నియోజకవర్గాల్లో పరిస్థితులు ఉన్నప్పటికీ పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదన్న వార్తలు అనేకం వస్తున్నాయి. అందుకే పవన్ ఫీల్డ్ లెవెల్ లో ఫోకస్ చేయకపోతే ఉన్న పార్టీ క్యాడర్ చేజారి పోయే పరిస్థితులు నెలకొన్నాయి

# తొక్కిసలాటపై విచారణ కమిటీ



**తిరుపతి, జనవరి 23, పెన్ పవర్:** ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతి తొక్కిసలాట ఘటనకు సంబంధించి న్యాయ విచారణకు ఆదేశించింది. తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తర ద్వార దర్శనం 10 రోజులపాటు కల్పించారు. ఈనెల 10 నుంచి 19 వరకు భక్తులు స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం గుండా దర్శించుకున్నారు. అయితే ఈ దర్శనాలకు సంబంధించి టోకెన్ల జారీ ప్రక్రియ ఈనెల 9న తిరుపతిలో ప్రారంభించారు. చాలా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓ కేంద్రం వద్ద తొక్కిసలాట జరగడంతో ఆరుగురు భక్తులు చనిపోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. తిరుమల చరిత్రలోనే అత్యంత విషాద ఘటన ఇది. అందుకే ప్రభుత్వం సీరియస్ చర్యలకు ఉపక్రమించింది. కొంతమంది అధికారులపై సస్పెన్షన్ వేటు వేసింది. మరికొందరిపై బదిలీ వేటు వేసింది. త్వరలో ఈవో తో పాటు అడిషనల్ ఈవో పై చర్యలు ఉంటాయని ప్రచారం నడిచింది. అయితే సరిగ్గా ఇదే సమయంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ సత్యనారాయణ మూర్తి నేతృత్వంలో న్యాయవిచారణ జరిపించాలని నిర్ణయించింది. ఆరు నెలల లోగా ఈ ఘటనపై న్యాయవిచ్చారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.ఈ ఘటనలో చనిపోయిన వారికి తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు 25 లక్షల రూపాయల చొప్పున పరిహారం అందజేసింది. అలాగే తీవ్రంగా గాయపడిన వారికి ఐదు లక్షలు, గాయాలైన వారికి రెండు లక్షలు చొప్పున పరిహారం అందించారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కూడా ఇచ్చారు. ఆయా కుటుంబాల్లో చదువుకోవాల్సిన పిల్లల బాధ్యతను టీటీడీ తీసుకుంది. అయితే ఈ ఘటన విషయంలో ప్రతిపక్షాల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో.. న్యాయ విచారణకు ఆదేశించింది రాష్ట్ర ప్రభుత్వం.గత రెండు వారాలుగా తిరుపతితొక్కిసలాట ఘటనకు సంబంధించి వివాదం కొనసాగింది. ప్రభుత్వంతో పాటు టీటీడీపై విమర్శలు చేసింది వైసిపి. ఇందులో టిటిడి బాధ్యతరాహిత్యం ఉందని స్పష్టమైంది. అయితే ఈ విషయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్కువగా స్పందించారు. టీటీడీ ట్రస్ట్ బోర్డు తప్పకుండా క్షమాపణలు చెప్పాల్సిందేనని తేల్చి చెప్పారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్, ఈవో, అడిషనల్ ఈవో అంతా క్షమాపణలు చెప్పాలని కోరారు. స్వయంగా మృతుల కుటుంబాలను పరామర్శించి పరిహారం చెక్కులు అందించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో రెండు బృందాలు మృతుల కుటుంబాల వద్దకు వెళ్లి చెక్కులు పంపిణీ చేశాయి. అయితే ఈ వివాదం ఇప్పుడిప్పుడే సద్దుమణిగింది. అయినా సరే న్యాయవిచారణకు ప్రభుత్వం ఆదేశించడం విశేషం.జస్టిస్ సత్యనారాయణమూర్తి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి. ఆయన నేతృత్వంలో ఈ తొక్కిసలాట ఘటనకు సంబంధించి విచారణ జరగనుంది. జూలై నాటికి నివేదిక అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే మరోవైపు టీటీడీ విషయంలో కఠిన చర్యలకు దిగేందుకు ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. సమూల ప్రక్షాళనకు.. టీటీడీలో సమన్వయానికి సైతం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. ముఖ్యంగా మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# హ్యాట్రిక్ విజయాలు.. శ్రీలంకను చిత్తు చేసిన భారత్



**హైదరాబాద్ పెన్ పవర్:** అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. ఈ టోర్నీలో మనోళ్లు వరుసగా మూడో విజయం సాధించారు. తొలుత కరేబియన్ జట్టును.. తరువాత ఆతిథ్య మలేషియాను మట్టి కురిపించిన భారత మహిళలు.. గురువారం జరిగిన మ్యాచ్‌లో శ్రీలంకను చిత్తు చేశారు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 60 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష (49బీ 44 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకుంది. కెప్టెన్ నికి ప్రసాద్(11), మిథిలా వినోద్(16), జోషిత(14) పరుగులు చేశారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన లంకేయులు 58 పరుగులకే పరిమితమయ్యారు. లంక బ్యాటర్లలో రష్మిక సెవ్వండి (15) ఒక్కరే రెండెంకెల స్కోర్ చేయగలిగారు. భారత జట్టుకు ఇది వరుసగా మూడో విజయం. లీగ్ దశలో ఇంకో రెండు మ్యాచ్‌లు మిగిలిఉన్నాయి. జనవరి 26న బంగ్లాదేశ్‌తో, జనవరి 28 న స్కాట్లాండ్ జట్లతో తలపడాల్సి ఉంది.

# రంజీ మ్యాచ్ లో కూడా నిరాశ పరిచిన రోహిత్ శర్మ

**పేలవ ఫామ్ ను కొనసాగిస్తున్న స్టార్ బ్యాట్స్ మన్ రోహిత్**

**రంజీట్రోఫీలో జమ్ముకశ్మీర్ తో జరిగిన మ్యాచ్ లోనూ విఫలం**

**19 బంతుల్లో 3 పరుగులు చేసి ఔటైన హిట్ మ్యాన్**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవలి కాలంలో ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన పేలవ ఫామ్ ను కొనసాగిస్తున్నాడు. రంజీట్రోఫీలో ముంబై తరపున ఆడుతున్న రోహిత్... ఈ మ్యాచ్ లో కూడా తీవ్రంగా నిరాశపరిచాడు. జమ్ముకశ్మీర్ తో జరుగుతున్న మ్యాచ్ లో ఓపెనర్ గా బరిలోకి దిగిన రోహిత్ శర్మ ప్రారంభం నుంచే తడబడ్డాడు. జమ్ముకశ్మీర్ బౌలర్లను ఎదుర్కోవడానికి ఇబ్బంది పడ్డాడు. 19 బంతులను ఎదుర్కొన్న రోహిత్ కేవలం 3 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. మరో స్టార్ బ్యాట్స్ మన్ జైశ్వాల్ కూడా కేవలం 4 పరుగులకే పెవిలియన్ చేరాడు. రెడ్ బాల్ ఫార్మాట్ లో రోహిత్ చాలా ఇబ్బంది పడుతున్నాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్ లో మొత్తం 5 ఇన్నింగ్స్ లలో కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. అంతకుముందు ఇండియాలో న్యూజిలాండ్ తో జరిగిన సిరీస్ లోనూ రోహిత్ విఫలమయ్యాడు. ఈ నేపథ్యంలో రోహిత్ పై విమర్శలు ఎక్కువయ్యాయి.

# గాయంతో విలవిల్లాడిన రూ. 23 కోట్ల ప్లేయర్.. ఐపీఎల్ ఆడేది అనుమానమే




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 మెగా వేలంలో టీమిండియా ఆల్ రౌండర్ వెంకటేశ్ అయ్యర్ జాక్ పాట్ కొట్టిన సంగతి తెలిసిందే. అతన్ని కోల్ కతా నైట్ రైడర్స్ ఏకంగా రూ.23.75 కోట్ల భారీ ధర వెచ్చించి కొనుగోలు చేసింది. అయ్యర్ గత నాలుగు ఐపీఎల్ సీజన్లలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టులో కీలక పాత్ర పోషించాడు. 2021లో జట్టు ఫైనల్‌కు చేరుకోవడంలోనూ.. 2024 సీజన్‌లో ఆ జట్టు ట్రోఫీ ముద్దాడడంలోనూ తనవంతు సహకారం అందించాడు. ఐపీఎల్ 2025 కోసం వెంకటేష్ అయ్యర్ పై కేకేఆర్ భారీ అంచానాలు పెట్టుకుంది. ఆల్ రౌండర్ గా జట్టును ముందుకు నడపగలడని అతనికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పనున్నారని సమాచారం. ఈ దశలో ఈ ఆల్ రౌండర్ కు దురదృష్టం వెక్కిరించింది. రంజీ ట్రోఫీలో భాగంగా కేరళతో జరుగుతున్న మ్యాచ్ లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు చీలమండ గాయం అతన్ని వేధించింది. యార్కర్ ఎదుర్కొనే సమయంలో అతనికి ఈ గాయం అయినట్టు తెలుస్తుంది. గ్రౌండ్ లోకి ఫిజియో వచ్చినప్పుడు నొప్పితో విలవిల్లాడాడు. దీంతో రిటైర్డ్ హర్ట్ గా మైదానం నంచి వెనుదిరిగాడు. అయ్యర్ గాయం తీవ్రమైనదిగా కనిపిస్తుంది. అయితే అయ్యర్ తిరిగి బ్యాటింగ్ రావడం సంతోషించే విషయం. మ్యాచ్ తర్వాత అతనికి స్కానింగ్ నిర్వహించాల్సి ఉంది. ఒకవేళ గాయం తీవ్రమైనదిగా తేలితే మరో రెండు నెలల్లో ప్రారంభం కాబోయే ఐపీఎల్ సీజన్ కు అయ్యర్ దూరం అయ్యే ఛాన్స్ ఉంది. ఐపీఎల్ కు ముందు ఈ విషయం కోల్ కతా నైట్ రైడర్స్ యాజమాన్యాన్ని ఆందోళనకు గురి చేస్తుంది.

# విశ్వంభర ఆగమనం ఎప్పుడు..?





చీరలో కృతి శెట్టి యొక్క అందమైన క్లిక్‌లు



శ్రీలీల అద్భుతమైన పోజులు

'భోళా శంకర్' డిజాస్టర్ గా మారిన తర్వాత మెగాస్టార్ చిరంజీవి మొదలుపెట్టిన సినిమా "విశ్వంభర". బింబిసార ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో ఈ సోషియో ఫాంటసీ అడ్వెంచర్ మూవీ తెరకెక్కుతోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఈపాటికే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. అయితే సంక్రాంతికి రిలీజ్ చెయ్యాలనుకున్న ఈ చిత్రాన్ని, రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' కోసం వాయిదా వేసుకున్నారు. మేకర్స్ ఇంకా తదుపరి విడుదల తేదీని ప్రకటించలేదు. 'విశ్వంభర' సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి చెయ్యాల్సి ఉంది. సినిమాని సమ్మర్ సీజన్ లో థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. కానీ దీనిపై టీమ్ సైడ్ నుండి ఇంకా ఎలాంటి అఫిషియల్ అప్‌డేట్ రాలేదు. మరోవైపు వేసవిలో మంచి డేట్స్ అన్నీ లాక్ అయిపోతున్నాయి. ఇప్పటికే పలు క్రేజీ పాన్ ఇండియా సినిమాలు, భారీ బడ్జెట్ చిత్రాలు కర్చీఫ్స్ వేశాయి. మార్చి మొదలుకొని మే నెలాఖరు వరకూ రిలీజ్ చార్ట్ ఫుల్ అయిపోయింది. ఉగాది, ఈద్ స్పెషల్ గా మార్చి నెలాఖరున అనేక చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. 'హరి హర వీర మల్లు', 'ది రాజా సాబ్', 'కుబేర', 'రాబిన్ హుడ్', 'మ్యాడ్ స్క్వేర్', 'ఘాటి', 'మిరాయ్', 'జాక్', 'కన్నప్ప', 'హిట్ 3', 'మాస్ జాతర' ,%ఎఱ% 12 లాంటి సినిమాలు సమ్మర్ సీజన్ లో రిలీజ్ కాబోతున్నాయి. లూసిఫర్, థగ్ లైఫ్, రెట్రో, గుడ్ బ్యాడ్ అగ్లీ, ఇడ్లీ కడాయి వంటి మరికొన్ని డబ్బింగ్ సినిమాలు కూడా తెలుగులోకి రాబోతున్నాయి. వీటి మధ్యలో 'విశ్వంభర' ఎప్పుడు వస్తుందనేదే ఆసక్తికరంగా మారింది.'విశ్వంభర' సినిమా డిజిటల్ హక్కుల కోసం మేకర్స్ భారీ ధరలను కోట్ చేస్తున్నారట. ఇటీవల కాలంలో అమెజాన్ ప్రైమ్ వీడియో, నెట్‌ఫ్లిక్స్ వంటి ప్రముఖ ఓటీటీలు డిజిటల్ హక్కులను భారీ మొత్తాన్ని ఖర్చు చేయడానికి వెనకాడుతున్నాయి. ఇప్పుడు చిరంజీవి సినిమాకి కూడా నిర్మాతలు కోట్ చేసిన రేటు పెట్టడానికి సిద్ధంగా లేరని అంటున్నారు. సమ్మర్ లో ఇప్పటికే ఓటీటీ రిలీజ్ స్లాట్స్ బుక్ అయిపోవడంతో, విశ్వంభర సినిమాని సమ్మర్ లో రిలీజ్ చేయడం సాధ్యమేనా? అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com